

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## మీ విజయాలు దేశానికే గర్వకారణం


- కోనేరు హంపి, అర్జున్ ఇరిగేసికి సీఎం చంద్రబాబు ప్రశంసలు

3



# 28 రాష్ట్రంలో ఇక జిల్లాలు

- కొత్తగా పోలవరం, మార్కాపురం
- 9 జిల్లాలు యథాతథం.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు
- మారిన అన్నమయ్యజిల్లా స్వరూపం
- జిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు
- కడప జిల్లాలోకి రాజంపేట, తిరుపతిలోకి రైల్వేకోడూరు
- ప్రకాశంలోకి అద్దంకి, నెల్లూరు జిల్లాకు గూడూరు
- మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి
- తప్పులు సరిచేసి రాజముద్రతో పాస్ బుక్‌లు
- గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్పు
- సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలపై రూ.41 కోట్ల మేర వడ్డీ మాఫీ
- ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన మంత్రులు అనగాని, సత్యకుమార్, నాదెండ్ల



2

*మంత్రివర్గం ముగిశాక తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్ర పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండాలంటే భౌగోళిక, జనాభా, పరిపాలనా అవసరాలకు అనుగుణంగా జిల్లాల నిర్మాణం ఉండాలని అభిప్రాయపడ్డారు. విధిలేని పరిస్థితుల్లోనే రాయచోటిని జిల్లా కేంద్రం నుంచి మార్చాల్సి వచ్చిందని సీఎం తెలిపారు. రాయచోటి కేంద్రంగా జిల్లా కోసం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పోరాడుతున్నారని, అయితే కేవలం ఒక్క నియోజకవర్గంతో జిల్లా కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజంపేట వాసులు కడప జిల్లాలో చేర్చాలని కోరుకుంటున్నారని, రైల్వేకోడూరు వాసులు తిరుపతి కోరుకుంటున్నారని సీఎం తెలిపారు. అందువల్ల ప్రజా ప్రయోజనాల కోసం మార్పు తప్పలేదని వివరించారు. 2025లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని సీఎం వివరించారు. 2026లో మరింత బాగా పనిచేయాలని మంత్రివర్గ సహచరులకు సూచించారు. ఈ సందర్భంగా ఏడాదిలో సాధించిన పాలనా విజయాలను సీఎం చంద్రబాబు చదివి వినిపించారు.*

# రాయచోటి అభివృద్ధి బాధ్యత నాది



5


- ప్రణాళికా బద్ధంగా మౌలిక వసతులు, సదుపాయాలు
- మెడికల్ కాలేజ్ ఏర్పాటు
- మంత్రి మండిపల్లికి సీఎం చంద్రబాబు భరోసా
- మంత్రులు అనగాని, అచ్చెన్నాయుడు సమక్షంలో సీఎంతో మంత్రి మండిపల్లి భేటీ
- ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడిన ముఖ్యమంత్రి
- రాయచోటిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక మమకారం: మంత్రి మండిపల్లి

## సాయిబాబా మృతి తీరని లోటు

- కుటుంబానికి అండగా ఉంటాం

- కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సీఎం చంద్రబాబు పరామర్శ

*అమరావతి (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. సాయిబాబా మృతి పార్టీకి... వ్యక్తిగతంగా తనకు తీరని లోటన్నారు. సాయిబాబు కుటుంబ సభ్యులతో సోమవారం సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్‌తో, తనతో సాయిబాబాకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా సాయిబాబా అందరికీ సుపరిచితులని సీఎం కొనియాడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు*



*వెళ్లిన సమయంలో ముందుగా వచ్చి స్వాగతం పలుకుతారని, అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు తనసానుభూతిని తెలిపిన సీఎం... అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.*





4


ప్రపంచ వేదికలపై
## మీ ప్రతిభ అద్భుతం

- కోనేరు హంపికి మంత్రి లోకేష్ అభినందనలు

అన్ని దేవాలయాల్లో
## ‘శ్రీవారి సేవకులు’ తరహా విధానం

- రెవెన్యూ సేవలు సులభంగా అందాలి
- సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ-వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3





3

రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మృతి..
కుటుంబానికి
## రూ.కోటి పరిహారం

- ఎస్బీఐలో ఎస్‌జీఎస్‌పీ ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సదుపాయం
- సచివాలయంలో బాధిత కుటుంబానికి చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ప్రభుత్వ విజయాలను ప్రజలకు చెప్పాలి

- ప్రజల సేవలో ప్రభుత్వం.. కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి
- పార్టీ నేతలకు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటరీ నేతలతో టెలికాన్ఫరెన్స్

4

## మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

- రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- రెండు మండలాలతో రెవెన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు
- ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి
- వైసీపీ విష ప్రచారానికి తెర

4

# ఈ ఏడాది ఎన్నో విజయాలు

- సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా పరుగులు
- విజనరీ నేత చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి జోరు

7

*కూటమి పాలనలో ఈ ఏదాది రాష్ట్రంలో సంక్షేమం రెట్టింపయింది. అంతకు మించి అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. సూపర్ సిక్స్ హామీలు సూపర్ స్పీడ్‌తో అమలవుతున్నాయి. రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. విశాఖ వేదికగా జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. పరిశ్రమలకు రాయితీలు ఇచ్చేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎస్క్రో-ఖాతాలు ఏర్పాటు చేస్తున్నారు. వైసీపీ హయాంలో గోతులమయమైన రహదారుల పునర్నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు.*



చైతన్యరథం



# ఏపీలో ఇక 28 జిల్లాలు

- కొత్తగా పోలవరం, మార్కాపురం
- 9 జిల్లాలు యథాతథం.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు
- మారిన అన్నమయ్య జిల్లా స్వరూపం
- జిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు
- కడప జిల్లాలోకి రాజంపేట, తిరుపతిలోకి రైల్వేకోడూరు
- ప్రకాశంలోకి అద్దంకి, నెల్లూరు జిల్లాకు గూడూరు
- మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి
- గ్రామ,వార్డు సచివాలయాల పేర్లుమార్పు
- సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలపై రూ.41 కోట్ల మేర వడ్డీ మాఫీ
- ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన మంత్రులు అనగాని, సత్యకుమార్, నాదెండ్ల

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగామార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటుకానున్నాయి. అన్నమయ్య జిల్లా స్వరూపం మారనుంది. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి ఈ నెల 31న తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది.

అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చారు. రాయచోటి ఈ జిల్లాలోనే కొనసాగుతుంది. ఇప్పటి వరకు అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేట నియోజకవర్గాన్ని కడపజిల్లాకు, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాకు,గూడూరును తిరుపతిజిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రక్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్,సత్యకుమార్‌తో కలిసి మీడియాకు అనగాని వెల్లడించారు. గత 18నెలలుగా ఏపీలో సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ హయాంలో జారీ చేసిన జీవోలు ప్రజలకు ఓపెన్ డొమైన్‌లోఅందుబాటు లో ఉండేవి కావని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో పార దర్శకపాలన అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమశాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. రూ.41 కోట్ల మేర రుణాలపై వడ్డీ మాఫీకి కేబినెట్ ఆమోదం తెలిపింద న్నారు. అలాగే స్మార్ట్ మీటర్లను ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో



ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం సరైన కసరత్తు లేకుండా జిల్లాల విభజన చేసిందని, గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

### వారి ఫొటోలు ఉండవు: సత్యప్రసాద్

గ్రేటర్ విజయవాడ,గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ రెండు నగరాలను గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారు. రాజముద్రతో 21.8లక్షల పాస్ బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జనవరి 9లోగా వీటి పంపిణీ పూర్తిచేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్ బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌పై గత పాలకుల ఫొటోలు తొలగించాం. జిల్లాల పునర్వవస్థీకరణపై ఈ సమావేశంలో కీలక చర్చ జరిగిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన స్పందన, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే ఈమార్పులు చేపట్టినట్లు వివరించారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులుచేయలేదని.. 17జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలవరం జిల్లాను రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. 17జిల్లాల్లో మొత్తం 25మార్పులు చేసినట్లు తెలిపారు. రంపచోడవరం ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు, ఒకే పార్లమెంట్ పరిధిలో మూడు జిల్లాలు ఉన్నా కూడా ఈజిల్లా ఏర్పాటుచేశామని వివరించారు. పోలవరం పరిసరప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా తప్పించటంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సామర్లకోట మండలాన్ని పెద్దాపురం నియోజకవర్గానికి మార్చినట్లు తెలిపారు. అలాగే పెనుగొండ గ్రామానికి వాసవీ పెనుగొండగా పేరుమార్చినట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్చినట్లు వివరించారు. ప్రకాశంజిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం ఉంటుందన్నారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలను కలిపి మార్కా పురం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలోకి చేర్చామని తెలిపారు. రాజంపేటను ఎప్పటినుంచో జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రజల అభిప్రాయం మేరకు కడప జిల్లాలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.

మదనపల్లిని జిల్లాగా చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రంగా మాత్రం మదనపల్లె ఉంటుంది. రాయచోటి నుంచి మదనపల్లికి హెడ్ క్వార్టర్స్ మార్చామని వివరించారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మడకశిర, బనగానపల్లె, అద్దరోడ్డు పేరిట కొత్తగా రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అలాగే ఆదోనిలో పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల సంఖ్యను పెంచి ఆదోని-1, ఆదోని-2గా విభజించినట్లు ప్రకటించారు. ఈ జిల్లాల, మండలాల మార్పులన్నీ 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

### కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు: సత్యకుమార్

ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం.. మౌలిక వసతుల కోసం దాదాపు రూ.3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

### రహదారుల కోసం భారీగా నిధులు: నాదెండ్ల మనోహర్

ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటివరకు రూ.50వేలకోట్ల వరకూఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులుచేశాం. ఇప్పటి వరకు రూ.1200కోట్లు వెచ్చించి రోడ్లనువేశాం. రూ.2,500 కోట్లు మంజూరుచేసి రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నామని మంత్రి మనోహర్ తెలిపారు.

### మంత్రిమండలి నిర్ణయాలు

ఏలూరు జిల్లా నూజివీడు టౌన్, మండలంలో మొత్తం 9.96 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్(ఐఐపీఎం) స్థాపన కోసం హార్టికల్చర్,సెరికల్చర్ విభాగ డైరెక్టర్‌కు 33 సంవత్సరాల కాలానికి లీజు ప్రాతిపదికన బదిలీ చేసేందుకు రెవెన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన గ్రామంలో 9.88 ఎకరాల భూమి లీజును భూమిని వేదాంత లిమిటెడ్‌కు ఆన్‌షోర్ డ్రిల్లింగ్ కార్యకలాపాల కోసం మూడు సంవత్సరాల కాలానికి పునరుద్ధరించేందుకు రెవెన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది

తిరుపతి జిల్లా దామినేడు గ్రామంలో మొత్తం 28.37 ఎకరాల ప్రభుత్వ భూమిని "స్పోర్ట్స్ సిటీ" స్థాపన కోసం శాప్‌కు ఉచితంగా బదిలీ చేసేందు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో అమరావతిలో వివిధ మౌలికసదుపాయాల ప్రాజెక్టుల అమలు కోసం ఎన్ఐడీఏ (నాబార్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్) స్కీమ్ కింద నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డ్) నుండి రూ.7,387.70కోట్ల రుణం పొందేందుకు ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు మంత్రి మండలి అనుమతి ఇచ్చింది.

వరల్డ్ బ్యాంక్, ఏడీబీ ఫైనాన్స్‌తో అమరావతి క్యాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద "సర్వే, ఇన్వెస్టిగేషన్, డిజైన్, కన్‌స్ట్రక్షన్, టెస్టింగ్, ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్-2 కమిషనింగ్ (కెపాసిటీ 8400 క్యూసెక్) 15సంవత్సరాల ఆపరేషన్, మెయింటెనెన్స్‌తో లంప్‌సమ్ కాంట్రాక్ట్(టెండర్) ప్రాతిపదికన ఎల్ 1బిడ్‌ను ఆమోదించేందుకు ఏడీసీఎల్ చైర్‌పర్సన్ అండ్ ఎండీకి అధికారం ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అమరావతి క్యాపిటల్ సిటీలో ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ల లేఔట్‌లలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అనుబంధంగా జోన్-8 ఏరియాలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం,పెనుమాక,ఉండవల్లి గ్రామాల్లో, ప్రక్కనే ఉన్న జోన్‌లలోని పెనుమాక లేఔట్‌లో "రోడ్లు, డ్రైన్స్, వాటర్ సప్లై,సీవరేజ్, పవర్, ఐసీటీ కోసం యుటిలిటీ డక్ట్స్, రీయూజ్ వాటర్‌లైన్,ఎస్‌టీపీ, అవెన్యూ ప్లాంటేషన్" నిర్మాణానికి ఎల్ 1 బిడ్‌ను ఆమోదించేందుకు ఏడీసీఎల్ చైర్‌పర్సన్ అండ్ ఎండీకి అధికారం ఇస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

తిరుపతి జిల్లా సెట్టిపల్లి లాండ్ పూలింగ్ స్కీమ్ కింద తిరుపతి అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ అమలు చేసిన అన్నికన్వేయెన్స్ డీడ్స్‌కు సంబంధించి లబ్ధిదారులకు/కేటాయింపుదారులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదంతెలిపింది. సెట్టిపల్లి గ్రామంలో దశాబ్దాలుగా టైటిల్‌లేకుండా ప్రైవేట్ ఆక్రమణలో ఉన్న పెద్ద భూములను క్రమబద్ధీకరించేందుకు ఈ లాండ్ పూలింగ్ స్కీమ్ ప్రవేశపెట్టారు.

సీఆర్‌డీఏ ప్రాంతంలో వివిధ సంస్థలకు భూమి కేటాయింపులకు సంబంధించి మంత్రుల బృందం సిఫార్సులకు

- (మిగతా వివరాలు 4లో)

# అన్ని దేవాలయాల్లో..
# 'శ్రీవారి సేవకులు' తరహా విధానం

- రెవెన్యూ సేవలు సులభంగా అందాలి
- సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ - వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని దేవదాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించి వారి జాబితాను సిద్ధం చేయాలి.. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్రస్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా పని చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### ధాన్యం కొనుగోళ్లలో ఫిర్యాదులు రాకూడదు

రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే-పీహెచ్సీలు కలిసి పని చేయాలి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుందంటూ సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీ విజయాలు దేశానికే గర్వకారణం

- కోనేరు హంపి, అర్జున్ ఇరిగేసికి సీఎం చంద్రబాబు ప్రశంసలు





అమరావతి (చైతన్యరథం): ఎఫ్ఐడీఈ (ఫిడే) వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి,అర్జున్ ఇరిగేసిలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికీ వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు.

ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్యపతకం గెలుచుకున్న కోనేరు హంపిని సీఎం చంద్రబాబు అభినందించారు. కేవలం ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీమళ్లీ పోటీ పడి సత్తా చాటడం ద్వారానే ఛాంపియన్లుగా అవతరిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా హంపి నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు.అద్భుత విజయాలతో కూడిన స్థిరమైన మీ ప్రస్థానం కోట్లాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తి దాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.

ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఇరిగేసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.


ప్రముఖ చెస్ ఛాంపియన్, గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఇరిగేసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయానికి శ్రీకారం చుట్టారంటూ సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## రైలు ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా ఎలమంచిలి రైలుప్రమాదం పట్ల శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ప్రమాద ఘటనలో ఒకరు మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రైలులో మంటలు వ్యాపించాయన్న విషయం తెలుసుకొని వెంటనే స్పందించి ఘోర ప్రమాదం నుంచి కాపాడిన అగ్నిమాపక సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

### రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మృతి..

## కుటుంబానికి రూ.కోటి పరిహారం




- ఎస్బీఐలో ఎస్‌జీఎస్‌పీ ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సదుపాయం
- సచివాలయంలో బాధిత కుటుంబానికి చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ప్రమాదవశాత్తూ మరణించిన సందర్భాల్లో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఎస్‌జీఎస్‌పీ బీమా పథకం ఎంతో ఊరటగా ఉంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో ఎస్‌జీఎస్‌పీ (స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజి) ఖాతా ద్వారా కల్పిస్తున్న ప్రమాద మరణ బీమా పథకంలో భాగంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్టీఆర్ జిల్లా నందివాడ ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పిచ్చేశ్వరరావు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సోమవారం రూ.కోటి చెక్కును అందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ బీమా పథకం వరం లాంటిదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ఎంకే మీనా, ఎక్సైజ్ కమిషనర్ సిహెచ్. శ్రీధర్, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాహుల్ దేవ్ శర్మ, ఉద్యోగ సంఘాల తరపున ఏపీ పీఈఈఏ అధ్యక్షులు కె.కామేశ్వర రావు, బి.నర్సింహులు, బి.రమణ, ఎస్బీఐ ప్రాంతీయ మేనేజర్ సూర్యప్రకాశ్, ఏజీఎం పి.రవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ఇంత మొత్తంలో బీమా అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎస్బీఐలో ఎస్‌జీఎస్‌పీ ఖాతా కలిగిన ఉద్యోగులకు బీమా ప్రయోజనాలు అందించడం హర్షణీయమన్నారు. ఈ పథకం ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఉత్తమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చైతన్యరథం

రైలులో అగ్ని ప్రమాద సమయంలో

## మీ తక్షణ స్పందన, సహాయ చర్యలు భేష్

**- యలమంచిలి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సీఎం చంద్రబాబు అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): టాటానగర్-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లోని బోగీలలో మంటలు చెలరేగి రైలు ఆగిపోయిన తర్వాత, దాని నుండి 150మందికి పైగా ప్రయాణికులను సురక్షితంగా తరలించడంలో అనకాపల్లి జిల్లా యలమంచిలి పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది చూపించిన తక్షణ స్పందనపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. వారు చూపించిన వేగవంతమైన, సమన్వయంతో కూడిన ప్రతిస్పందనను అభినందిస్తున్నానన్నారు. ముందు, వెనుక బోగీలను వెంటనే వేరు చేసి, మరింత నష్టాన్ని నివారించిన ఆర్పీఎఫ్, రైల్వే సిబ్బంది సత్వర చర్యలను కూడా ఆయన అభినందించారు. ప్రమాద సమయంలో ఆందోళనతో కూడిన ప్రయాణికులను సముదాయిస్తూనే వారిని సురక్షితంగా బయటకు తరలించడంలో చూపించిన వృత్తి నైపుణ్యం, సకాలంలో సాయం అందించిన సమర్థత ఎంతైనా అభినందనీయమని సీఎం చంద్రబాబు కొనియాడారు. అయితే దురదృష్టవశాత్తూ ఈ సంఘటనలో ఒకరు మృతి చెందారంటూ బాధిత కుటుంబానికి సీఎం చంద్రబాబు హృదయపూర్వక సంతాపం తెలియచేశారు.

## ప్రపంచ వేదికలపై మీ ప్రతిభ అద్భుతం

**- కోనేరు హంపికి మంత్రి లోకేష్ అభినందనలు**




అమరావతి (చైతన్యరథం): ఖతార్‌లో జరిగిన ఫిడే ఉమెన్స్ వరల్డ్ రాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ -2025లో కాంస్య పతకం సాధించిన కోనేరు హంపికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. గత సంవత్సరం వరల్డ్ రాపిడ్ టైటిల్ గెలుచుకున్న తర్వాత, ప్రపంచ స్థాయి పోటీల్లో స్థిరంగా ప్రదర్శిస్తున్న అద్భుత ప్రతిభ..ఆమె క్రమశిక్షణ, మొక్కవోని పట్టుదల, ఏకాగ్రత, క్రీడా స్ఫూర్తికి నిదర్శనమని కొనియాడారు. హంపి సాధించిన విజయం.. విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశానికే గర్వకారణమన్నారు. రాబోయే కాలంలో ఆమె స్వర్ణ పతకం సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



- **రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్**
- **రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు**
- **ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి**
- **వైసీపీ విష ప్రచారానికి తెర**

అమరావతి (చైతన్యరథం): రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి తెర పడింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం, కె.గంగవరం మండలాలతోపాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో ఇన్నాళ్లుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తూ వైసీపీ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ ప్రజలను వైసీపీ నాయకులు తప్పుదారి పట్టించిన సంగతి విదితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం(ఆర్డీవో), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం(డీఎస్పీ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎక్కడా లేని విధంగా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ కేవలం రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విజయాలను ప్రజలకు చెప్పాలి

- **ప్రజల సేవలో ప్రభుత్వం.. కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి**
- **పార్టీ నేతలకు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు**
- **ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటరీ నేతలతో టెలికాన్ఫరెన్స్**





అమరావతి (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సమర్థుడైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్నికల హామీలన్నీ వేగంగా అమలు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమించిన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో సోమవారం టెలి కాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళ, బుధవారాల్లో పార్టీ నాయకులందరూ ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులందరికీ తెలియజేశారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేశామన్నారు. ఈ పథకానికి సుమారు రూ.10,090 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ప్రయాణ భారం తగ్గించామన్నారు. అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు... రూ. 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద ఇప్పటికి రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులు, కానిస్టేబులు పోస్టులు భర్తీ చేశామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' తో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం చేస్తున్నామన్నారు. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేశామన్నారు. అవకాశాలను మేరకు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని.. అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. "ప్రజల సేవలో ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలని సూచించారు. మై టీడీపీ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలని సూచించారు.

**విధ్వంసం నుంచి వికాసం దిశగా..**

టెలి కాన్ఫరెన్స్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాల్సిన బాధ్యత నాయకులపై ఉందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు పెడుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ల మాదిరిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని పల్లా ఉద్ఘాటించారు.

# ఏపీలో ఇక 28 జిల్లాలు

*(2వ పేజీ తరువాయి)*

రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

మంగళగిరి తాడేపల్లి మునిసిపల్‌కార్పొరేషన్‌లో వికేంద్రీకృత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,మురుగునీటి శుద్ధికేంద్రం నిర్మాణానికి రూ.1673.51కోట్లతో పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు కే సురేష్‌కుమార్‌ను అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ఏసీఎఫ్) గా నియమించేందుకు, ఆ క్యాడర్‌లో సూపర్‌న్యూమెరరీ పోస్ట్‌ను సృష్టించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

షెడ్యూల్డ్ కులాలకుచెందిన 11,479 మంది లబ్ధిదారుల ప్రయోజనం కోసం ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ నుంచి తీసుకున్నరుణాలపై రూ.41.61 కోట్ల మేర వడ్డీ మాఫీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

2025-26 సంవత్సరానికి విద్యుత్ రంగంలో పనితీరుకు అనుసంధానించిన జీఎస్‌డీపీలో 0.50% వరకు అదనపు రుణాన్ని పొందేందుకు, ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లను అన్ని ప్రభుత్వ శాఖల్లో అమలు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతి జిల్లా దొరవారి సత్రం, తడ మండలాల్లో కాళంగి నది ఎడమ ఒడ్డున ఉన్న ఫ్లడ్‌బ్యాంక్ అభివృద్ధి పనుల్లో ప్యాకేజీ -1 కింద ఉన్న పనుల ప్రీ క్లోజర్‌కు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2024 జనవరి 1వ తేదీ నుండి డీఏ/డీఆర్ 3.64% పెంపు అమలులోకి వచ్చే విధంగా ఆర్థికశాఖ 2025 అక్టోబర్‌లో జారీ జేసిన ఉత్తర్వులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్పునకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఈ-కోర్ట్స్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని 13 జిల్లా కోర్టుల్లో 13 సిస్టమ్ ఆఫీసర్ పోస్టులు, 26 సిస్టమ్ అసిస్టెంట్ పోస్టుల కల్పనకు రాష్ట్ర మంచి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతిజిల్లా పేరూరు గ్రామంని ప్రభుత్వ భూమిలో హయత్ రీజెన్సీ పేరుతో ఐదు నక్షత్రాల లగ్జరీ హోటల్ నిర్మాణానికి 2024 ఫిబ్రవరి 14న కుదిరిన లీజ్ ఒప్పందాన్ని రద్దుచేసి, పెట్టుబడిదారు చెల్లించిన చట్టబద్ధ రుసుములను తిరిగి చెల్లించడానికి పర్యాటక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతిజిల్లా దుగరాజుపట్నంలో షిప్ బిల్డింగ్ డెవలప్‌మెంట్ స్కీం కింద గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్,షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి (ఏపీఎంబీ)కి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఎస్పీఎస్ఆర్ నెల్లూరుజిల్లా దామవరంగ్రామంలో 418.14 ఎకరాలభూమిని దగదర్తి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కోసం సేకరించేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు మంత్రి మండలి అనుమతి ఇచ్చింది.

లైఫ్ టాక్స్ వర్తించే మోటార్ వాహనాలపై లైఫ్ టాక్స్‌లో 10% చొప్పున "రోడ్ సేఫ్టీ సెస్" ప్రవేశపెట్టడానికి ఆర్డినెన్స్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

బాపట్ల మండలంలోని వెస్ట్ బాపట్ల గ్రామంలో 2ఎకరాల ప్రభుత్వ భూమిని టీడీపీ జిల్లా కార్యాలయ భవన నిర్మాణం కోసం ఆజిల్లా టీడీపీ అధ్యక్షుడిపేరిట లీజ్ పద్ధతిలో కేటాయించే ప్రతిపాదనకు రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలిపింది.

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం, గుడివాడ గ్రామంలో 18.57 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్రీయ సేవా సమితికి బదిలీ చేయడానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదన రాష్ట్ర మంత్రి ఆమోదం తెలిపింది. ఈ భూమికి ఎకరాకు రూ.80లక్షల చొప్పున, మొత్తం రూ.14,85,60,000 పరిహారం చెల్లించాలనే విశాఖ జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు భూ హక్కుల బదిలీకి అనుమతి.

అమరావతి రాజధానిలో "అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)" నిర్మాణానికి రూపకల్పన, నిర్మాణ (డిజైన్- బిల్ట్) విధానంలో టెండర్ మంజూరు చేయడానికి రూ.137కోట్లు పరిపాలనా ఆమోదం ఇచ్చింది. అలాగే టెండర్ ప్రక్రియలో అతి తక్కువ బిడ్ సమర్పించిన ఎల్ 1 బిడ్డర్ అయిన లార్సన్ అండ్ టూబ్రో సంస్థకుకాంట్రాక్ట్ కేటాయించేందుకు రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధిశాఖకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

# రాయచోటి అభివృద్ధి బాధ్యత నాది

- ప్రణాళికా బద్ధంగా మౌలిక వసతులు, అభివృద్ధి
- మెడికల్ కాలేజీ ఏర్పాటు
- మంత్రి మండిపల్లికి సీఎం చంద్రబాబు భరోసా
- మంత్రులు అనగాని, అచ్చెన్నాయుడు సమక్షంలో సీఎంతో మంత్రి మండిపల్లి భేటీ
- ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడిన ముఖ్యమంత్రి
- రాయచోటిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక మమకారం: మంత్రి మండిపల్లి



అమరావతి (చైతన్యరథం): రాయచోటి అభివృద్ధి బాధ్యతలను తాను తీసుకుంటానని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని మార్చడంతో మనస్తాపానికి లోనైన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఈ మేరకు సోమవారం సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మంత్రి మండిపల్లిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. సీఎంఓ నుండి ఫోన్‌కాల్ రావడంతో మంత్రి మండిపల్లి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఉన్నారు. రాయచోటిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. రాయచోటిపై తనకున్న అనుబంధం, మమకారం గురించి ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

జిల్లా కేంద్రంగా లేనప్పటికీ గతంలో రూపొందించిన ప్రణాళికల ప్రకారమే రాయచోటిని ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు, పరిపాలనా సదుపాయాలతో రాయచోటి మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాయచోటిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయచోటి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

# ఉర్దూ భాషకు సీఎం చంద్రబాబు పెద్ద పీట



- ముస్లింలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం
- గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ కేటాయింపులు
- న్యాయ, మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్
- ఘనంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుక

విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రోత్సాహం అందిస్తోందని న్యాయ, మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ ఎమ్ డీ ఫరూఖ్ తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పాటై 50 సంవత్సరాలు అయిన సందర్భంగా 50 వసంతాల సురూర్ ఏ ఉర్దూ పేరిట విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సోమవారం స్వర్ణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ హాజరై మాట్లాడుతూ.. ఉర్దూ భాషాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే కృషి చేసారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉర్దూ భాషను అభివృద్ధి చేయడంలో పునాది మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు పరిపాలన నుంచే ప్రారంభం అయ్యిందన్నారు. ఉర్దూ అకాడమీకి తమ కూటమి ప్రభుత్వం తగినన్ని నిధులను కేటాయించిందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఉర్దూ విశ్వ విద్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసారన్నారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్ లో గతంలో ఎన్నడూ కేటాయించని విధంగా కేటాయింపులు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. మైనార్టీల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు.

## ఉర్దూ బాషకు మతంతో సంబంధం లేదు

ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫారుక్ షుబ్లీ మాట్లాడుతూ ఉర్దూ బాషకు మతంతో సంబంధం లేదన్నారు. తనను చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి సదా రుణపడి ఉంటానన్నారు. తమ హయాంలో ఉర్దూ అకాడమీని ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. అకాడమీ నూతన అధ్యయానికి ఉద్యోగుల సహకారంతో కృషి చేస్తామన్నారు. 1975, డిసెంబర్ 31న ఉర్దూ అకాడమీ ఏర్పాటయిందని, 2025 నాటికి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సురూర్ ఏ ఉర్దూ మహోత్సవం' అనే పేరుతో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉర్దూ అభివృద్ధికి దేశంలోనే మరెక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు.

## చంద్రబాబు హయాంలోనే ఉర్దూ వర్శిటీ

పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ అభివృద్ధికి, దేశంలోనే మొదటి ఉర్దూ యూనివర్సిటీ స్థాపన చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ కోసం దాదాపు 175 ఎకరాల స్థలాన్ని కేటాయించినప్పటికీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత ఉర్దూ అకాడమీ చైర్మన్ షుబ్లీతో తనకున్న పరిచయాన్ని, దళితుల హక్కుల కోసం, న్యాయం కోసం కలిసి చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. విజయవాడ నగర అభివృద్ధిలో ముస్లింల పాత్ర ఎనలేనిదని, నగరంలోని బోర్డులపై ఉర్దూ భాషకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. మాతృభాషను గౌరవించాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ కోరుకుంటారని, అందుకే తెలుగుతో పాటు ఉర్దూను కూడా సమానంగా గౌరవిస్తున్నారని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు.

శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారత దేశం అని ఇక్కడ పుట్టడం మనందరి అదృష్టమన్నారు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల అన్ని కులాలు, మతాలు కలిసి మెలిసి దేశంలో ఉంటున్నారన్నారు.. ఉర్దూ భాష అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానన్నారు..

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మైనార్టీల కోసం రూ.5,500 కోట్ల బడ్జెట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారన్నారు.. మసీదులకు, షాదీఖానాలకు ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనలేని తోడ్పాటు అందిస్తున్నారన్నారు.

ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన డాక్టర్ అబ్దుల్ హక్ టీమ్ కు టీమ్‌కు మంత్రి చేతుల మీదుగా ట్రోఫీని అందించారు.

కార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ,రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ గౌస్ పీర్, తదితరులు పాల్గొన్నారు.

# వేలంపేట మురికివాడ వాసులకు ఇళ్లు

**వీలైనంత త్వరగా ప్రత్యేక ప్రాజెక్టులో నిర్మాణం: మంత్రి నారాయణ**



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖపట్నంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పర్యటించారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి వేలంపేట లో పర్యటించారు. వారి వెంట మేయర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ గోవిందరెడ్డి ఉన్నారు. పూర్ణా మార్కెట్ సమీపం లోని వేలంపేటలోని స్లమ్‌లో నివసిస్తున్న వారి ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు సరైన ఇళ్లు లేక బాధలు పడుతున్నామని మహిళలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు విశాఖ పర్యటనలో స్లమ్‌లో ఉండేవారి పరిస్థితిని పరిశీలించాలని చెప్పారు. ఇక్కడ నివసిస్తున్న వారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. మొత్తం 177 కుటుంబాలు కొన్నేళ్లుగా ఇక్కడ ఉంటున్నాయి. 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణంపై ఆలోచన చేస్తున్నాం. సీఎంతో చర్చించి వీలైనంత త్వరగా ప్రత్యేక ప్రాజెక్టుగా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల్లో అలసత్వాన్ని సహించం

**100 శాతం ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి - మంత్రి డోలా డోలా బాలవీరాంజనేయస్వామి**



అమరావతి(చైతన్యరథం): ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగం లో అలసత్వం వహిస్తే సహించేది లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి స్వామి అధ్యక్షతన ఎస్సి సబ్‌ప్లాబ్ నిధుల వినియోగంపై నోడల్ ఏజెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు హెచ్వోడీలు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హెచ్వోడీలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావే శానికి హాజరు కావాలన్నారు. అనంతరం ఈ ఏడాది ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై డిపార్ట్‌మెంట్ల వారీగా వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ముగుస్తున్నా కొన్ని డిపార్ట్మెంట్లు సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో ఎందుకు వెనుకబడి ఉన్నాయని ప్రశ్నించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలని, నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. సబ్ ప్లాన్ నిధుల వినియోగానికి అంచనాలు రూపొందించేటప్పుడు ఊహాగానాలతో లెక్కలు వేయకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నిర్దిష్టమైన ప్రణాళికలతో అంచనాలు రూపొందించాలన్నారు. ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలపై మరింత దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

### పాతికేళ్ల తర్వాత కడప గడ్డపై పసుపుజెండా రెపరెపలు...!

## కూటమి వచ్చాకే కడప అభివృద్ధికి శ్రీకారం...

# వైఎస్ కుటుంబంతో ఒరిగింది శూన్యం!



రెడ్డెప్పగారి మాధవీరెడ్డి
కడప ఎమ్మెల్యే



**(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)**

కడప గడపలో పాతికేళ్ల తర్వాత పసుపుజెండా రెపరెపలాడించారు ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీరెడ్డి. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సమీప వైసిపి ప్రత్యర్థి, ఆనాటి ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాపై 18,860 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ప్రజలకు సేవచేయాలనే సంకల్పం, భర్త శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహం, చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చారు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీరెడ్డి. 1974లో కర్నూలు జిల్లా కాకరాడ గ్రామంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసిన రామసుబ్బారెడ్డి 3వసంతానంగా జన్మించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎ చదివిన మాధవీరెడ్డి కడప అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికైన తొలి మహిళా శాసనసభ్యురాలు. చిన్నప్పటి నుండి ప్రజాసేవ చేయాలనే తపనే నన్ను రాజకీయాలవైపు నడిపించింది.

తెలుగుదేశంపార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం, తనమామ రాజగోపాలరెడ్డి రాజకీయ చరిత్ర తన విజయానికి దోహదం చేశాయి. మేము వైసిపి నాయకుల మాదిరిగా భూమి పంచాయితీలు, డబ్బులు పంచాయితీలు చేయం. కడప నగర అభివృద్ధే తమ ధ్యేయమని అంటున్న ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీరెడ్డి అంతరంగం ఆమె మాటల్లోనే...!

### కార్యకర్తల కష్టంతోనే విజయఢంకా

మా నాన్నగారు చీఫ్ ఇంజినీర్ అవ్వడంతో కడప, అనంతపురం, రాజంపేట, నెల్లూరు, హైదరాబాద్ ఇలా చాలా ప్రాంతాల్లో నా విద్యాభ్యాసం సాగింది. నేను ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌ని. నా వివాహం అయిన తర్వాత నా భర్త సహకారంతో ప్రజాసేవ చేసేదాన్ని. 2023లో నా భర్త శ్రీనివాస్‌రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి కడప నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్‌గా నియమితురాలయ్యాను. 2024ఎన్నికల్లో చంద్రబాబు గారు నాకు కడప ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. 1999తర్వాత పాతికేళ్లలో టిడిపి గెలవని కడప నియోజకవర్గంలో నేను భారీ మెజారిటీతో గెలుపొందాను. కడప జిల్లాలో మా మామ, మాజీమంత్రి రాజగోపాల్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి, ప్రారంభించిన ప్రాజెక్టులు రైతాంగానికి ఎంతగానో ఊతమిచ్చాయి. బుగ్గవంక,గాలేరు-నగరి వంటి ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టులను ఆయన పోరాడి సాధించారు. పూర్వం వృద్ధులను ఇంట్లో ఉంచి కొడుకులు ఇతర ప్రాంతాల్లో పనికి వెళ్ళేవారు. అటువంటి సందర్భాల్లో మందులు కొనుక్కోవడానికి కూడా వారి దగ్గర డబ్బు ఉండేది కాదు. ఆ సంఘటనలు చూసి చలించిన రాజగోపాల్‌రెడ్డిగారు వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని తీసుకువస్తే బాగుంటుందని నాడు అన్న ఎన్టీఆర్ ఎన్టీఆర్‌కు సలహాఇచ్చారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కష్టం, రాజగోపాల్‌రెడ్డి గారి గుడ్ విల్‌తో నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను.



### వైసిపి పాలనలో నోరెత్తితే తప్పుడు కేసులే!

గత ఐదేళ్ల వైసిపి పాలనలో నాపై ఏడు కేసులు పెట్టారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేసినపుడు కార్యకర్తలతో కాగడా ర్యాలీ నిర్వహించినందుకు తప్పుడు కేసులు బనాయించారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా ఉండేది కాదు. మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి భయానక వాతావరణం సృష్టించారు. వైసిపి అరాచకపాలనతో ప్రజలు చావు దెబ్బకొట్టినా నేడు రోడ్లపైకి వచ్చి రప్పా.. రప్పా అంటూ చిందులేస్తున్నారు. అయినప్పటికీ మేం ప్రజాస్వామ్యబద్ధంగా ఓర్పుతో వ్యవహరిస్తున్నాం. అనుమతి లేకుండా రోడ్లపైకి వచ్చి వీరంగం సృష్టిస్తున్నా వారిపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. గతంలో కడపలో సరైన నిఘా వ్యవస్థ లేదు. 2017-18లో మా సొంత నిధులు రూ.50 లక్షలు ఖర్చు చేసి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశాం. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి వాళ్లు వాటిని ధ్వంసం చేసేశారు. కడపలో గంజాయి వ్యవస్థను కానీ, అడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి నిఘావ్యవస్థ తప్పనిసరి. ఈ



## లీడర్ వాయిస్

నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు పీ4 పద్ధతిని అనుసరించి స్థానికంగా ఉండే కొంతమంది సహాయం అందించాలని కోరాం. వైసీపీ దీనిపై కూడా రాజకీయంగా వాడుకోవాలని బురదజల్లే ప్రయత్నం చేసింది. మేం పారదర్శకంగా దాతలతోనే కంపెనీకి డబ్బు ఇప్పించాం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా త్వరలోనే ఈ వ్యవస్థను అధికారికంగా ప్రారంభిస్తాం.

### గత పాలకుల నిర్లక్ష్యం - కడపకు శాపం

గత ఎన్నికల్లో కూటమి మ్యానిఫెస్టోతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నేను ప్రత్యేకంగా మ్యానిఫెస్టో ను తయారుచేసి ప్రజల్లోకి వెళ్లాను. ఒక్కో గ్రామంలో ఒక్కో రకమైన సమస్య ఉంది. వాటన్నిటి పరిష్కారం కోసం నేను ప్రత్యేక మ్యానిఫెస్టోలో పొందుపర్చి ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నాను. మాది అర్బన్ నియోజకవర్గం కావడంతో రోడ్లు, డ్రైనేజీ సమస్యలే ఎక్కువగా ఉన్నాయి. ఏదైనా ప్రాంతం కార్పొరేషన్ అయితే అభివృద్ధి వేగంగా జరగడంతో పాటు ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. అయితే దురదృష్టవశాత్తు 20ఏళ్ల క్రితమే కడప కార్పొరేషన్ అయినా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో కడపనగరం వెనకబడిపోయింది. ఈ 20 సంవత్సరాల్లో జనాభా కూడా రెండింతలు అయింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి జరగలేదు. దానికి కారణం పదేళ్ల కాంగ్రెస్ పాలకులు, మరో 10 ఏళ్లు వైసీపీ పాలకులే. కడప జిల్లా నుండి వైఎస్ కుటుంబం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు అయినప్పటికీ కడప ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. కేవలం దోచుకోవడానికి మాత్రమే కడపను వినియోగించుకున్నారు. వారి నిరంకుశ పాలన వల్ల జిల్లా హెడ్ క్వార్టర్స్ అయిన కడప నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతంలాగా వెనకబడిపోయింది. కడపకు ఔటర్ రింగ్ రోడ్ వేశారని చెప్పుకుంటారే తప్పించి.. రాజశేఖర్ రెడ్డి పేరుతో ఉన్న కాలనీలో ఒక్క సెంటీ మీటర్ కాలువ కూడా వేయలేదు.

### చంద్రబాబు, లోకేష్ ఆదర్శంగా ముందుకు...!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు, యువ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నా. నేను కడప ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి వారానికి రెండు రోజులు.. "మన కడప.. స్వచ్ఛ కడప" కార్యక్రమాన్ని అమలుచేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నా. గత 20 ఏళ్లలో కడప కబ్జాకోరుల చేతిలో ఉండటం వల్ల చాలా ప్రభుత్వ అస్తులు అక్రమణకు గురయ్యాయి. నగరంలో ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయోగుర్తించి,వాటిని ప్రభుత్వానికి అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. వారానికి ఒకసారి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క కడప జిల్లాలోనే పార్టీలకు అతీతంగా 400 మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద దాదాపు రూ.5 కోట్ల వరకు ఇప్పించాం. కడపలో సీఎం రిలీఫ్ ఫండ్ కావాలని ఎవరైనా వస్తే వారికి తప్పకుండా సాయం అందేలాచూస్తున్నా. 2014-19 మధ్య కాలంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 4 వేల మందికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. సాయం కావాలంటూ ఎవరు వచ్చిన కూడా పార్టీలకు అతీతంగా సాయం అందిస్తా. ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తే వారే రాబోయే రోజుల్లో మనకు ఓటు బ్యాంకులుగా మారతారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం చేసే విషయంలో రాజకీయాలు ఉండకూడదన్నది నా అభిమతం.

### కార్పొరేషన్ ఎన్నికల్లోపే బుగ్గవంక బ్రిడ్జి పూర్తి

గత ప్రభుత్వంలో 2019-24 మధ్య బుగ్గవంకపై షామియాన బ్రిడ్జి, లా కాలేజి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నామని 10 సార్లు వైసీపీ నేతలు టెంకాయలు కొట్టారు. ఎన్నికల ముందు కూడా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసేది మేమేఅంటూ మరోకసారి టెంకాయి కొట్టి కడప ప్రజలను మోసం చేశారు. ప్రెగ్నెన్సీ మహిళలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే మంచాల మీద మోసుకొని బుగ్గవంక దాటాల్సిన పరిస్థితి ఉండేది. బుగ్గవంక బ్రిడ్జినిర్మాణం పూర్తిచేస్తానని నేను నాఎన్నికల మ్యానిఫెస్టోలో కడప ప్రజలకు మాట ఇచ్చాను. గత పాలనలో జీరో ప్రోగ్రెస్ వల్ల ఈ బ్రిడ్జి నిర్మాణపనులు రద్దయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ప్రాజెక్టు రద్దు కాకుండా చూశాం. ఆయన వెంటపడి నిధులు కొరత ఉన్నా ప్రాజెక్టును తిరిగి పట్టాలపై ఎక్కించి భూమిపూజ చేశాం. పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు ముందే ఈ బ్రిడ్జిల నిర్మాణాన్ని చివరి దశకు తీసుకువచ్చి కడప ప్రజలకు చూపించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న రవింద్ర నగర్ బ్రిడ్జి నిర్మాణానికి 2014-19లో స్పెషల్ ఫండ్స్ తెప్పించి ప్రత్యేక దృష్టి పెట్టి మూడు నెలల్లో శ్రీనివాస్‌రెడ్డిగారు పూర్తిచేశారు. నామ్యానిఫెస్టోలో రెండవది గంజాయి, డ్రగ్స్ నిర్మూలన. యువత పెయిన్‌కిల్లర్ ఇంజక్షన్లతో మత్తుకు బానిసవుతున్నారని రాష్ట్రంలో మొట్టమొదట ఈ సమస్యను లేవనెత్తింది నేనే. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరిగాయి. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా గారిని, నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ రవికిరణ్ గారిని కూడా నేను కలిసి వీటిని నిర్మూలించాలని కోరాను. నేడు కడపలో గంజాయి, డ్రగ్స్‌పై పూర్తిగా ఉక్కుపాదం మోపాం. డ్రోన్స్ ద్వారా కడప నగరాన్ని నిఘాపెట్టాం. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందినా, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటున్నాం.





# లిటిగేషన్ పాలసీపై
# మంత్రివర్గ ఉపసంఘం భేటీ

- అనవసర వ్యాజ్యాలను తగ్గించడమే లక్ష్యం
- ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలపై అన్వేషణ
- న్యాయ శాఖ పటిష్టత కోసం విస్తృత చర్చ
- పాల్గొన్న ఫరూక్, నాదెండ్ల, అనగాని, సత్యకుమార్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) -2025"ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది. సోమవారం వెలగపూడి సచి వాలయంలో న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమా ర్ యాదవ్‌లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చిం చారు. సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు. కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమై న, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగా లలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం- 2025" (ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ)పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భం గా న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారిం చడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి వివిధ పద్ధతు లను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని తెలిపా రు. ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించ డం, లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. న్యాయశాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళి కాబద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుప రి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యద ర్శి ప్రతిభాదేవికి సూచించారు. గుజరాత్, కర్నాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉపసంఘానికి తెలియజేయాలని కార్యదర్శిని ఆదేశించారు.

# ప్రాణాలు కాపాడారు..

- రైలు ప్రమాద ఘటనలో నిజమైన హీరోలు
- తక్షణమే స్పందించి ఘటనా స్థలికి రాక
- ప్రయాణికులను సురక్షితంగా కిందకి దించి..
- అగ్నిమాపక సిబ్బందిపై ప్రశంసల వెల్లువ

అనకాపల్లి(చైతన్యరథం): అనకాపల్లి సమీపంలోని యలమంచిలి రైల్వే స్టేషన్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటాక జరిగిన రైలు ప్రమాదం ఘటన వణుకుపుట్టించింది.టాటానగర్-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో ఆ అర్ధరాత్రి వేళ మంటలు చెలరేగి బోగీలు దగ్ధమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో అగ్ని మాపక సిబ్బంది, పోలీస్ యంత్రాంగం చూపిన తెగువను మనం మెచ్చు కోకుండా ఉండలేం. అర్ధరాత్రి 12:40గంటలకు సమాచారం అందగానే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఘటనా స్థలానికి చేరుకున్నారు. భయం కరమైన మంటల్లో చిక్కుకున్న బీ1,ఎం2 బోగీల నుంచి ప్రయాణికు లను సురక్షితంగా కిందకు దించారు.వారి అప్రమత్తత వల్లే వందలాది ప్రాణాలు నిలిచాయి. నాలుగు అగ్నిమాపక వాహనాలతో ప్రాణాలకు తెగించి పోరాడి మంటలు ఇతర బోగీలకు వ్యాపించకుండా అదుపుచేశారు.అంతా నిద్రపోతున్నవేళ తమ ప్రాణాలను పణంగాపెట్టి సామాన్యప్రయాణికులను కాపాడిన అగ్ని మాపక సిబ్బంది నిజమైన హీరోలని ప్రశంసిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో దురదృష్టవశాత్తు విజయవాడకుచెందిన చంద్రశేఖర్(70) సజీవదహనం కావ డం కలిచివేస్తోంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని కోరుకుందాం. మిగిలిన ప్రయాణికులను వెంటనే సామర్ల కోట నుంచి మరోరైలులో పంపేందుకు ఏర్పాట్లు చేసిన అనకాపల్లి ఎస్పీ, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు చెబుతున్నారు.

## కోనేరు హంపికి శాప్ చైర్మన్ రవినాయుడు అభినందన

అమరావతి(చైతన్యరథం): ఖతార్‌లో జరిగిన ప్రపంచ ఫిడే(ఎఫ్ఐడీఈ) వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో మరోసారి తెలుగుతేజం మెరిసింది. మహిళల విభాగంలో సీనియర్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి కాంస్యపతకం సాధించింది. వరల్డ్ రాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 5పతకాలు సాధించిన ఆమె విజ యం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. భవిష్యత్తులో మరెన్నోవిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు

1. సూపర్‌సిక్స్ పథకాల సూపర్ హిట్
2. తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం
3. స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటివరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం
4. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛన్ తీసుకునే అవకాశం
5. అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ
6. దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ
7. ఎన్టీఆర్ భరోసా: ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం..ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు
8. మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు
9. నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
10. ఆటోడ్రైవర్ల సేవలో: ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి
11. అన్న క్యాంటీన్ : 204 అన్న క్యాంటీన్లు. ఇప్పటివరకు 4 కోట్ల భోజనాలు
12. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు
13. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు వ్యయం
15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు
16. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు
17. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు-నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు
18. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం -మహిళలకు లక్ష కుట్టుమిషన్ల పంపిణీ
19. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ
20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు
21. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు- బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు
22. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు.ప్రతినెలా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'..డోర్ టు డోర్ కలెక్షన్
23. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం
24. కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు
25. సీఐఐ సమ్మిట్‌లో 610 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
26. 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు
27. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్
28. విశాఖ ఐటీ హబ్, గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన
29. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం
30. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు
31. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ,కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్
32. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు
33. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం
34. రాష్ట్రమంతటా ఒకేరోజు 13,326 గ్రామసభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం
35. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్
36. పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ
37. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం
38. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ - చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు
39. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు
40. పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు- వేగంగా వెలిగొండ పనులు
41. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్‌లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ
42. మార్కెట్ ఇంటర్వెన్షన్ - పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం
43. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.. పెరిగిన మూలధన వ్యయం
44. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు, నాలా చట్టం రద్దు
45. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి
46. గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో డిజీ హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ
47. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
48. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు
49. 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమం
50. గాడిన పడిన విద్యుత్ రంగం-ట్రూ డౌన్‌కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ.. ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు
51. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు.
52. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్-బీసీలకు రూ.20 వేల అదనపు సాయం
53. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
54. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రైవెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4
55. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి
56. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు- విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు
57. కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ సహకారం
58. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు - స్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్లతో కేంద్ర ఊతం
59. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు
60. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య

చైతన్యరథం

# కల్తీ మద్యం మరణాలు జగన్‌రెడ్డి హత్యలే

- ఐదేళ్లు కేసు విచారణ జరగకుండా అడ్డుకున్నారు
- సిట్ విచారణలో ఆయన అరాచకాలు బట్టబయలు
- మద్యం విషయంలో కూటమి ప్రభుత్వంపై కుట్రలు
- తప్పు చేసి తప్పించుకోవాలనుకోవడం అసాధ్యం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్




అమరావతి(చైతన్యరథం): జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి 29 మంది చనిపోయిన ఘటన ముమ్మాటికీ జగన్‌రెడ్డి హత్య లేనని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనంతా కల్తీ, దోపిడీ, అవినీతే. 2019-24 మధ్య కాలంలో జరిగినన్ని అక్రమాలు ప్రపంచంలో ఎక్కడా ఏ నాయకుడూ చేసి ఉండడు. మద్యం వ్యాపారం మొత్తాన్ని గుప్పెట్లో పెట్టుకుని కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. అడ్డగోలుగా రేట్లు పెంచి ప్రజలను కల్తీకి అలవాటు చేశారు. ధరల బాదుడుతో ప్రజలు నాటు సారాకు అలవాటు పడ్డారు. అక్కడ సారా వ్యాపారం చేసింది కూడా వైసీపీ నేతలేనన్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలన్నీ విచారణలో బయటకొస్తున్నాయి. జంగారెడ్డి గూడెం లో 29 మంది పేద కుటుంబాలను నాశనం చేశాడు. కల్తీ సారా వలనే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతుంటే.. కనీసం విచారణ కూడా జరపలేదు. పైగా అవన్నీ సాధారణ మరణాలేనని, నెలకు సగటున 90 మంది వరకు చనిపోతు న్నారంటూ అసెంబ్లీలో సమాధానం చెప్పడి జగన్‌రెడ్డి నీతి మాలిన రాజకీయానికి నిదర్శనం. నాటి కేసును మసిపూసి మారేడు కాయ చేయాలని జగన్‌రెడ్డి ప్రయత్నించినప్పటికీ.. సిట్ విచారణలో అన్నీ బయటకొస్తున్నాయి.

### నాణ్యమైన బ్రాండ్లను తీసుకొచ్చాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్‌రెడ్డి తీసుకొ చ్చిన కల్తీ బ్రాండ్లను నిషేధించి, నాణ్యమైన బ్రాండ్లను అందుబా టులోకి తీసుకొచ్చాం. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు అందుబాటులో ఉంచాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ.99 బ్రాండ్లు తీసుకొచ్చాం. అదే సమయంలో మద్యం క్వాలిటీకి ప్రాధాన్యమిచ్చి 13 స్థాయిల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. కల్తీని నిరోధించడం కోసం సురక్ష యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ ట్రేస్ చేసేలా వ్యవస్థను రూపొందించాం. జగన్‌రెడ్డి అక్ర మాలన్నీ బయటకొస్తుండడంతో.. కూటమి ప్రభుత్వంపై కుట్రలు చేయాలని ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయారు. గత ఐదేళ్లు ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారు చేసిన అనుభవంతో మళ్లీ తయారు చేసి ఆ నెపాన్ని ప్రభుత్వంపై వేయాలనుకున్నారు. చివరికి వారే అడ్డంగా దొరికి జైలుపాలయ్యా రు. తాజాగా నెల్లూరులో ఒక వృద్ధుడితో ఐదు మద్యం బాటిళ్లు కొనుగోలు చేయించి అతనికి తెలియకుండా వీడియోలు తీసి బెల్టు షాపుల కోసం అంటూ సోషల్ మీడియాలో హడావుడి చేశారు. చివరికి కొనుగోలు చేసిన వృద్ధుడే వచ్చి కొంతమంది డబ్బులిచ్చి కొనుగోలు చేయించారని చెప్పడంతో మరో కుట్ర బయటపడింది. రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ రెడ్డి అండ్ కో కుట్రలు సిగ్గుచేటు. తప్పు చేసినోళ్లను వదిలిపెట్టబోం. తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు.



## సాయిబాబు మృతి టీడీపీకి తీరని లోటు

**ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ - అంతిమయాత్రలో పాడె మోసి కన్నీటి వీడ్కోలు**

**పాల్గొన్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు**

సికింద్రాబాద్(చైతన్యరథం): అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షుడు, సికింద్రాబాద్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు, దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ పిన్నమనేని సాయిబా బా హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఎన్టీ రామారావు వీరాభిమానిగా తెలుగుదేశం పార్టీకి వీరసైన్య కార్యకర్తగా ఎంతో సేవలు అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగుల సంస్థ చైర్మన్‌గా అనేక సేవలు అందించారు. ఆయన మరణం అటు అభిమానులను, ఇటు పార్టీ కార్యకర్తలను కూడా శోకసంద్రంలోకి తీసుకువెళ్లింది. పిన్నమనేని సాయిబాబు ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. సాయిబాబు పార్థివదేహాన్ని సోమవారం సందర్శించి నివాళులర్పించారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి జెండాను మోసిన తొలి కార్యకర్తగా ఎన్ని కష్టాలు వచ్చినా ముందుండి పార్టీని కార్యకర్తలను నడిపించారని కొనియాడారు. అభిమానిగా, కార్యకర్తగా ఎన్టీఆర్‌కు, టీడీపీకి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన ఆత్మశాంతి చేకూరాలని టీడీపీ, ఎన్టీఆర్ కుటుంబం తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయిబాబు పాడె మోసి ఎన్టీఆర్ అభిమానికి చివరిసారి వీడ్కోలు పలికారు. పలువురు ప్రముఖులు, నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.


# వైసీపీ నేతల భూకబ్జాలు

- కోసువారిపల్లిలో ఆ పార్టీ నాయకుడి దందా
- డాక్యుమెంట్ల పేరుతో పిలిపించి బెదిరింపులు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

మంగళగిరి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన సుధీర్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తన గోడు వెళ్లబోసుకున్నారు. తమ గ్రామంలో సర్వే నెం.573లో 9.98 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. తమ పెదనాన్న వారి అవసరాల కోసం 4.9 సెంట్ల భూమిని కొందరు నాగులబ్బ కుమారులు వెంకటరమణ, జనార్దన, చంద్రశేఖర, మరొకరికి విక్రయించారు. అయితే వారు తమకు ఇచ్చినవి కాకుండా 1.60 సెంట్లు తమ భూమిని ఆక్రమించారు. తాము తహసీల్దార్ ద్వారా సర్వే చేయించగా 1.60 సెంట్ల అదనపు భూమి ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయినప్పటికీ వారు భూమిని ఇవ్వడంలో నిరాకరిస్తు న్నారు. ఈ వ్యక్తులు వైసీపీ పార్టీ నాయకులు కావడం వల్ల గత ఐదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి అర్జీలు స్వీకరించారు.

### వైసీపీ నాయకుల కబ్జా యత్నం

విశాఖపట్నంకు చెందిన చంద్రశేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం జిల్లా పొన్నం రెవెన్యూ గ్రామంలో సర్వే నెం. 121-4లోని జిరాయితీ మెట్టు భూమిపై కోర్టు తీర్పు మేరకు 10-09-2023న రిజిస్ట్రేషన్ జరిగి రెవెన్యూ రికార్డులు తమ పేరున ఉన్నాయి. అయినప్పటికీ భూమికి సంబంధం లేని గంటా ఉపేంద్ర, అతని అనుచరులైన వైసీపీ నేతలు నీలంశెట్టి రామకృష్ణ (సర్పంచ్), రావాడ మోహనరావు (ఎంపీటీసీ) అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని అక్రమ కబ్జా ప్రయ త్నాలను నిలిపివేయాలని కోరారు. అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్‌రెడ్డి,



ఎం.ము రళిమోహన్‌రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని సర్వే నెం.436, 436/హెచ్ (1.46 ఎకరాలు) ప్రభుత్వ గయాలు భూమి, ఇది తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగప డుతోంది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత పూస గౌరిశం కర్‌రెడ్డి ఈ భూమిని అక్రమంగా తన ఖాతాలో ఎక్కించుకుని భూమి తనదేనంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నాడు. వారిపై చర్య లు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.

### శుభశ్రీ డెవలపర్స్ మోసం

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన దుర్గ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం చంద్రగూడెం గ్రామం హారిన్య గార్డెన్స్-1 వెంచర్‌లోని ప్లాటు నెం.3 (ఎ.0-11 సెంట్లు) ను దస్తావేజు నెం.7032/2022, తేది 08-12-2022 ద్వారా శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి.నాగేష్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. మూడేళ్లు అయినా తనకు అప్పగించకపోవడంతో పాటు మల్లె సాగు ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు. తరువాత విచారణలో అదే భూమిని మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలే దు. శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి.నాగేష్, వారి పార్టనర్లు తమని మోసం చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఆక్రమణకు యత్నం

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మేరీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..7వ డివిజన్ పరిధిలోని స్థిర ఆస్తిలో ఆరుగురు అన్నదమ్ములకు చట్టబద్ధంగా వాటాలు ఉండగా ప్రతిఒక్కరికీ 18 1/2 గజాల భూమి వాటాగా వచ్చింది. అయితే తమ పెద్దమ్మ వారు వైసీపీ కార్యకర్తలు పరస కృష్ణకు డబ్బులు ఇచ్చి తమ వాటా భూమిలో అక్రమంగా పునాదులు తవ్వుతూ ఆక్రమణకు ప్రయత్ని స్తున్నారు. విషయం ప్రశ్నించగా “మీకు దిక్కు ఉన్న చోటు చెప్పు కోండి” అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను నిలిపివేసి తమ భూమిని అప్పగిం చి న్యాయం చేయాలని కోరారు.

### అనువైన చోట ఇళ్ల స్థలాలు ఇవ్వండి

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కాసులారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.143/1లో మొత్తం 2.97 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం కొంత భాగం కొనుగోలు చేసినప్పటికీ ఆ భూమి ఇళ్ల నిర్మాణానికి అనుకూలం కానిది కావడంతో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఈ నేపథ్యంలో 800 కుటుంబాలు తీవ్ర నివాస సమస్యను ఎదుర్కొంటున్నాయి. జగనన్న కాలనీకి నిరుపయోగంగా ఉన్న ఈ భూమికి ప్రత్యామ్నాయంగా అనుకూ లమైన స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు.

### 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చారు

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన హనుమంతరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.79లో తమ కుటుంబానికి గత 100 సంవత్సరాలుగా చెందిన భూమి డాక్యుమెంట్ నెం.1562/ 1926, విస్తీర్ణం 2.60 ఎకరాలు ఉంది. మేకల వాగు అభివృద్ధి కోసం 1986 భూసేకరణ నెం.7/96 (31-03-1996) ప్రకారం 4 సెంట్లు మాత్రమే సేకరించగా మిగిలిన 2.56 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు తప్పుగా 22-ఏ నిషేధిత జాబితా లో చేర్చి వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించారు. తమ భూమిని 22-ఏ జాబితా నుంచి తొలగించి వెబ్‌ల్యాండ్‌లో పునఃనమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పార్టీ కార్యకర్తలే : ఎంపీ శ్రీ భరత్

**●'సుపరిపాలన తొలి అడుగు' కింద ఉత్తమ కార్యకర్తలకు పురస్కారాలు**

**●భవిష్యత్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చురుగ్గా పనిచేయాలి**



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేసే పార్టీ కార్యకర్తల సేవలను తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరిచిపోదని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ స్పష్టం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలను ప్రోత్సహించేందుకు 'సుపరిపాలన తొలి అడుగు' పేరుతో విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన వివిధ స్థాయిల్లో సేవలందిస్తున్న 36 మంది కార్యకర్తలను ఎంపిక చేసి వేదికపైకి ఆహ్వానించి పురస్కార ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎం.పి. మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ... భవిష్యత్ ఎన్నికల్లో పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉత్తమ కార్యకర్త పురస్కారాన్ని అందుకున్నవారిపై మరింత బాధ్యత పెరుగుతుందని, ఆ బాధ్యతను గుర్తుంచుకుని మరింత సమర్థతతో పనిచేయాలని సూచించారు. 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం ద్వారా కార్యకర్తలకు ఇచ్చే గుర్తింపు, మిగిలిన వారు స్ఫూర్తి పొందడం కోసమన్నారు. ఎంపిక కాలేని కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, మరింత కృషితో పని చేసి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, విశాఖ టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చోడేపట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస్, విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన టిడిపి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి బలం, బలగం కార్యకర్తే

**●సుపరిపాలనలో తొలి అడుగు ఉత్తమ కార్యకర్త అవార్డు ప్రదానోత్సవంలో టిడిపి అరకు ఇన్‌ఛార్జ్ సియ్యారి దొన్ను దొర**



అరకు (చైతన్యరథం): పార్టీకి బలం, బలగం కార్యకర్తేనని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. మండలంలోని సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు ఉత్తమ కార్యకర్త అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఉత్తమ సేవలు అందించిన కార్యకర్తలకు అవార్డులు ప్రదానం చేసిన అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ... భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే బలమైన కార్యకర్తలు ఉండడం అదృష్టమన్నారు. పార్టీ పైనా, పార్టీ నిర్మాణం పైనా, పార్టీని నడిపించే చంద్రబాబు నాయుడు, లోకేష్ పైనా ఉన్న నమ్మకమే దీనికి కారణం అని చెప్పారు. కార్యకర్త నిలబడితేనే పార్టీ నిలబడుతుందని కార్యకర్త సంక్షేమమే ప్రాథమిక సూత్రంగా పార్టీ నడపాల్సిన అంశాన్ని ఎప్పుడూ తెలుగుదేశం విస్మరించబోదన్నారు. ప్రభుత్వం గాని, పార్టీ గాని చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గొంతు వినిపించేది కేవలం కార్యకర్తలు మాత్రమేనన్నారు. ప్రతి ఇంటికి ప్రతి ఊరికి వెళ్లి చంద్రబాబునాయుడు, తానో ఇంకొకరో ఇంకొకరో ప్రభుత్వంగాని పార్టీ చేసే మంచి పని గానీ వివరించలేరని అది కేవలం కార్యకర్తతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో ఏ మూలకెళ్ళినా తాను తెలుగుదేశం కార్యకర్తనని గర్వంగా చెప్పుకునే విధంగా వారికి పార్టీ గౌరవిస్తుందన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలే నని పేర్కొన్నారు. కార్యకర్తలే ఊపిరిగా వారి సంక్షేమమే శ్వాసగా ఏ పార్టీ అయితే నడుస్తుందో ఆ పార్టీకి మనుగడ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించి పేదరికం నుండి ప్రజలకు విముక్తిని కల్పించాలి అన్నదే తెలుగుదేశం సిద్ధాంతం**

# ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం

**●కూటమి పాలనలో వాడపల్లి అభివృద్ధి వేగవంతం**

**●కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఎంపీ గంటి హరీష్ మధుర్‌తో కల్సి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవంలో ఆయన ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన 19 మంది పాలకమండలి కార్యవర్గంలో దేవస్థానం పాలకమండలి ఛైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు, సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. నూతన పాలకమండలికి ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన వాడపల్లి పాలకవర్గం నియామకం ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది అంటేనే ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలకవర్గ ఛైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని ప్రారంభించారు. రూ.80లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్‌ను ప్రారంభించారు. రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్‌ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలో కార్యకర్తల కృషి అమోఘం : ఎమ్మెల్యే మిరియాల



రంపచోడవరం (చైతన్యరథం): టీడీపీలో కార్యకర్తల కృషే అమోఘమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన పార్టీ సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలను జాతీయ పార్టీ గుర్తించినట్లు పేర్కొన్నారు. దానిలో కష్ట పడి మంచిగా సేవశీలదించి మన పార్టీ యాప్లో నమోదు చేసిన వారిని జాతీయ పార్టీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్య, శాఖమంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... పార్టీలో కష్టపడిన అందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. మన నియోజకవర్గంలో కొన్ని చోట్ల అంతర్జాల సేవలు అందుబాటులో లేకపోయిన చాలా చురుకుగా చేయటం అభినందనీయం అని కొనియాడారు. ఇలాంటి ప్రశంసలు అందుకోవటం గర్వకారణం అన్నారు. ఇకముందు కూడా ప్రజా సేవలో ముందుకు సాగాలని కోరారు. మీలాంటి ఉత్తమ కార్యకర్తలు ఉండటం శు భపరిణామమన్నారు. అనంతరం జాతీయ పార్టీ కార్యదర్శి నారా లోకేష్ సంతకం చేసి ఫ్రెమ్ లతో వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిలో పెద్దాడ నూకరాజు, బుచ్చిరాజు శ్యామల, ఎచ్చు రాము, కొట్టి రవీంద్ర బాబు, చెవల కుమార్ బాబు, సంకురు పెంటమ్మ, గోగులోతు. శ్రీను, అన్నిక నాగేశ్వరరావు తదితరులకు ఆమె చేతులు మీదుగా శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా ఉత్తమ కార్యకర్తలు మాట్లాడుతూ మమ్మల్ని పార్టీ గుర్తించి ఇలా ప్రోత్సహం ఇవ్వటం మరచిపోలేని సంఘటనని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, అరకు పార్లమెంట్ ఎస్టీ విభాగం నాయకులు ఇల్లా చిన్నారెడ్డి, సీతపల్లి బాపనమ్మ తల్లి దేవస్థానం సభ్యులు సిద్ధా వెంకన్నదొర, సాధల సత్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం : ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వ్యాఖ్యానించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 43 మంది కార్యకర్తలకు సోమవారం ఎమ్మెల్యే ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి గోవిందరావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని పేర్కొన్నారు. వారి అంకితభావం, కష్టపడి పనిచేసే తత్వమే పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలబెడుతోందన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం అందించే దిశగా పార్టీ శ్రేణులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే అన్నారు. ఈ క్రమంలో ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెంచేలా విశేషంగా పని చేసిన 43 మంది కార్యకర్తలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రశంస పత్రాలు అందజేశామని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ద్వారా కార్యకర్తల్లో మరింత ఉత్సాహం, బాధ్యత పెరుగుతుందని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండి పనిచేయాలని అవార్డు గ్రహీతలకు సూచించారు. పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# బొల్లా "డోల్ల" మాటలను 'ఛీ' కొడుతున్న ప్రజలు: చీఫ్ విప్ జీవి

**◆అసత్య ప్రచారం చేస్తే పరువు నష్ట ధావ వేస్తా జీవీ హెచ్చరిక**



విసుకొండ (చైతన్యరథం): బొల్లా అహంకారానికి, అసత్య ప్రచారాలకు వినుకొండ నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, బొల్లా 'డొల్ల' మాటలు మానుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఘాటుగా హెచ్చరించారు. టిట్కో ఇళ్ల వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్లు బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరించిన నియంత పోకడకి, అహంకారం, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న పారదర్శకత పాలన, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని చూసి వైసీపీ వెన్నులో వణుకు పుట్టిందని, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బొల్లా బ్రహ్మనాయుడు భయపడుతూ ప్రజలు పూర్తిగా అతనిని మరిచిపోతారేమోనని ఉనికి కోసం ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై అసత్య ప్రచారంతో బురదచల్లుతూ నోరు పారేసుకుంటున్నాడని ఆగ్రహించారు. ఈ ఏడాది రైతులకు సరిపడా యూరియా, డిఏపి ఎరువులు సకాలంలో అందించి కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసి రైతుల మన్ననలు పొందిందన్నారు. ఎక్కడ రైతులకు లేని సమస్య బొల్లా బ్రహ్మనాయుడుకి రావటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా నిరాధారణమైన ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. శివశక్తి బయోటెక్ కంపెనిపై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. నీతి నిజాయితీకి శివశక్తి బయోటెక్ కంపెనీ మారుపేరని, 4 గురు సీఎంలతో బెస్ట్ ప్రొడక్షన్ అవార్డులను శివశక్తి బయోటెక్ అందుకున్న చరిత్ర ఉందని తెలిపారు. కంపెనీపై అసత్య ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేసి బొల్లా బ్రహ్మనాయుడుని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. వైసీపీ పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు నియంతల వ్యవహరించి పట్టణంలో టిడిపి ఫ్లెక్సీలు తొలగించడమే కాకుండా కక్షగా మార్చుకొని ఫ్లెక్సీలు కోసి వేసిన నీచమైన చరిత్ర కళదన్నారు. రోడ్డుకు అడ్డుగా ఇష్టానుసారంగా పెట్టిన ఫ్లెక్సీలను అధికారులు తొలగిస్తే దానిని రాజకీయాలకు ఆపాదించి ఆరోపించడం సరికాదన్నారు. బ్రహ్మనాయుడు అసత్య ప్రచారాలు ఐదేళ్లు ప్రజలు విని మోసపోయారని, బొల్ల డొల్ల మాటలపై నియోజవర్గ ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు నిరాధారణమైన ఆరోపణలు, అసత్య ప్రచారాలు మానుకుని ప్రతిపక్ష పాత్ర పోషించాలని హితవు పలికారు. నోటికొచ్చినట్లు వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వినుకొండ దివ్య వర్గంలో భూ కబ్జాలు చేసింది నీవేనని, నరసరావుపేటలో ఏబీఎం ఆస్తులు కాల్ చేసావని, వినుకొండలో నీవు ఉంటున్న ఇల్లు గ్రామ కంఠం ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలు కో కొల్లలుగా ఉన్నాయని అన్నారు. రైతులమంతా పాలు అమ్మితే వాటిల్లో నీళ్లు కలుపుకొని అమ్మి నీవు ఎంత అక్రమార్చన పొందావో మాకు తెలుసు అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత ఆరోపణలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి సూచనలు సలహాలు ఇస్తూ గౌరవం కాపాడుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో జనసేన నాయకులు నాగ శ్రీను, నిస్సంకర శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# వెల్నెస్ సెంటర్‌కు ఎమ్మెల్యే బోడే శంకుస్థాపన



పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరులో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్కు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ భూమి పూజ చేశారు. గ్రామంలోని సుగాలి కాలనీ మూడో వార్డులో రూ.31 లక్షలతో, ఎస్సీ కాలనీలో సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద సుమారు రూ.70 లక్షల నిధులతో లక్ష లీటర్ల కెపాసిటీ కలిగిన ట్యాంకులను నిర్మించి ప్రారంభించామని. .ఇకపై సుగాలి, ఎస్సీ కాలనీ వాసులకు నీటి సమస్య ఉండదన్నారు. త్వరలో వెల్నెస్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

# గుంటూరు జిల్లాలో తగ్గిన క్రైమ్‌రేట్... ఎస్పీ వెల్లడి

గత ఏడాదితో పోల్చితే గుంటూరు జిల్లాలో ఈ ఏడాది క్రైమ్‌రేట్ 13 శాతం తగ్గిందని గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. చిన్నారులు, మహిళలు వృద్ధులపై దాడులు ఈ ఏడాది పది శాతం వరకు తగ్గాయన్నారు.

# క్రిస్టియన్ స్మశాన అభివృద్ధికి నారా లోకేష్ సహకారం



మంగళగిరి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి పట్టణంలోని బాప్టిస్ట్‌పేట సంఘ సమాదుల తోటలో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో చేయించిన వివిధ రకాల అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు సోమవారం ప్రారంభించారు. సంఘ సమాదుల తోటలో విశ్రాంతి గది, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, మరుగుదొడ్లు నిర్మించారు. బాప్టిస్ట్‌పేట సంఘ సమాదులతోటను అభివృద్ధి చేయించినందుకు దళిత సోదరులు, సంఘ పెద్దలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ బాప్టిస్ట్‌పేట వాసుల అవసరాలను గుర్తించి సమాదుల తోటలోకి వెళ్లేందుకు రోడ్లు, అంత్యక్రియలు అనంతరం అవసరమైన ఏర్పాట్లను మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో చేయించటం జరిగిందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారంకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్మశానవాటికలు అభివృద్ధికి నోచకోకపోవడంతో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో స్మశాన వాటికల పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పాస్టర్ కొడాలి విజయ్, బాప్టిస్ట్‌పేట సంఘ కాపరి ఇల్లూరి జోసెఫ్, సంఘ పెద్దలు కలకోటి బోయేజ్, నందిగం వసంతరావు, కలకోటి దేశయ్య, కంతేటి జేమ్స్, ప్రాతూరి ప్రేమ్ కుమార్, పొలుమట్ల ప్రేమ్ కుమార్, పాస్టర్ రవికుమార్, కలకోటి సుబ్బారావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యరారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, కోదమల సురేష్(సైమన్), వేమూరి మైనర్ బాబు, ఎడ్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**◆ఉమ్మడి కృష్ణా జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ప్రారంభోత్సవం**

**◆ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఆ కార్యక్రమంలో క్రీడాకారులు కూడా భాగస్వామ్యం కావాలని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో డిసెంబర్ 29 నుంచి డిసెంబర్ 30 వరకు జరిగే ఉమ్మడి కృష్ణా జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025–26ను ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ క్రీడాజ్యోతి వెలిగించి ఈ పోటీలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను గాల్లోకి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఉమ్మడి కృష్ణా జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలో ఎక్కడ క్రీడాపోటీలు జరిగిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ప్రోత్సహించటమే కాకుండా, అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు విద్యార్థులు ఎడ్యుకేషన్‌తో పాటు క్రీడాల్లో కూడా రాణించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. విజయవాడకు చెందిన క్రీడాకారులు క్రీడల్లో బాగా రాణిస్తున్నారని కొనియాడారు. విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో నగరానికి చెందిన సూర్య చరిష్మా విజయం సాధించి యువ క్రీడాకారులకు స్ఫూర్తి అందించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశ్యంతోనే నగదు బహుమతులను భారీ పెంచటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని మైదానాలు తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు.

**ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ...** క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందు వుంటారన్నారు. క్రీడలకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తారని తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సీఎంగా చంద్రబాబునాయుడు వున్నప్పుడు హైదరాబాద్‌లో ఏషియన్ ఆఫ్రో గేమ్స్ నిర్వహించి తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే సత్తా వుందని నిరూపించాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.యు.రీజన్) జి.వి.రామచంద్రరావు, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.విజయసారథి, డిపార్టెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీలో అంతర్గత విభేదాల ప్రచారం నిరాధారం : ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్డీయే కూటమి నేతల మధ్య పూర్తి సమన్వయం ఉందని, మేయర్ కోవెలమూడి రవీంద్రకు తమకు అంతర్గత విభేదాల ప్రచారం నిరాధారమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలు ప్రస్తావిస్తూ.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన మొదటి రోజు నుంచే గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) తమకు పూర్తి స్థాయిలో సహాయ-సహకారాలు అందించారని తెలిపారు. ఎమ్మెల్యేగా తాము, ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర, అలాగే కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల్లో విజయం సాధించడమే కాకుండా, నగరాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నామని పేర్కొన్నారు. మేయర్‌గా కోవెమలమూడి రవీంద్ర ఎన్నికైన నాటి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఆయన సంపూర్ణ సహకారం అందించారని, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ సైతం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి వేగం మరింత పెరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో గుంటూరు నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్లలో కూటమి అభ్యర్థులను పూర్తి స్థాయిలో గెలిపించేందుకు, మేయర్, ఎంపీతో పాటు కూటమి పార్టీ నేతలందరం కలిసి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కొంతమంది కావాలనే ఈ విషయాన్ని వక్రీకరించి, అంతర్గత విభేదాలు ఉన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలకు ఎలాంటి ఆధారాలు లేవని ఎమ్మెల్యే మాధవి ఖండించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టీడీపీ నాయకులదే : సోమిరెడ్డి

**●నోరు పారేసుకుంటున్న వారికి ఘాటుగా సమాధానం చెప్పే బాధ్యత తీసుకోవాలి**




తిరుపతి (చైతన్యరథం): ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టీడీపీ నాయకులదేనని, ప్రభుత్వంపై నోరు పారేసుకుంటున్న వారికి ఘుటాగా సమాధానం చెప్పే బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సోమవారం తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నూతన అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి, కమిటీలోని ప్రతినిధులను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "నాలుగు సార్లు ఎంపీగా గెలిచి రెండు సార్లు కేంద్రమంత్రిగా వ్యవహరించిన ఎంతో అనుభవజ్ఞురాలైన పనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలిగా, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం కలిగిన తిరుపతి పార్లమెంటు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించే అవకాశం రావడం నిజంగా అదృష్టం. పనబాక లక్ష్మి టీటీడీ సభ్యురాలిగా శ్రీవారి సేవలోనూ ఉన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉంది. అర్థంపర్థం లేని మాటలతో నోరు పారేసుకునే వారికి గుణపాఠం చెప్పే బాధ్యత కూడా పార్టీ కమిటీదే. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్న మేము ప్రత్యర్థులెవరైనా రాజకీయంగా ఆరోపణలు చేస్తే తాటతీసి వదిలిపెట్టేవాళ్లం. రాజకీయ ప్రత్యర్థుల విమర్శలు, ఆరోపణలకు ఘాటుగా సమాధానం చెప్పడంతో పాటు వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.4 వేలు, రూ.6 వేలు రూ15 వేలు పింఛన్లు ఇస్తున్నది ఏపీలోనే. ఏపీలో పింఛన్ల కోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం..రూ.8 వేల కోట్లతో తెలంగాణ రెండో స్థానంలో ఉండగా, దేశంలోని పెద్దపెద్ద రాష్ట్రాలన్నీ పింఛన్ల కోసం రూ.3 వేల కోట్లు, రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెడుతున్నాయి. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాల అమలులోనే కూటమి ప్రభుత్వం దేశంలోనే ముందుంది. వైసీపీ పాలనలో జగన్ రెడ్డి కీలక శాఖలను మూసివేయడంతో పాటు మరికొన్ని శాఖలను నిర్వీర్యం చేసి తప్పు చేశారు. వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలను మూతేసి తాను చేసేదే సంక్షేమమనే ధోరణిలో ఉన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి మించి సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుంటే జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ నిరంతరం దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారు. దొంగ సాక్షి కూడా ప్రతి అంశాన్నీ చిలువలు పలువలు చేసి అసత్య వార్తలను వండి వారుస్తోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని జనాల్లోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులతో పాటు టీడీపీ నాయకులు, జిల్లా, మండల కమిటీల్లోని నేతలు కీలకపాత్ర పోషించాలి." అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కేబినెట్ ఆమోదంపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని ఎమ్మెల్యే వివరించారు. కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.

# ఫోర్లు, సిక్సర్ లు, సూపర్ ఓవర్‌లతో దద్దరిల్లుతున్న నారా లోకేష్ క్రీడా ప్రాంగణం



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -4 పోటీలు 9 వ రోజు కొనసాగాయి ఈ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు, ఫోర్లు, సిక్సర్‌లు, సూపర్ ఓవర్‌లతో ప్రాంగణం సందడిగా మారింది. 9వ రోజు బాషా 786 వర్సెస్ ఏఆర్కే బుల్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏఆర్కే జట్టు విజయం సాధించింది. నవులూరు నవాబ్స్ వర్సెస్ హెలిపాడ్ సీసీ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో హెలిపాడ్ సీసీ జట్టు గెలుపొందింది. మురళీ లెవెన్ పార్క్ రోడ్ వర్సెస్ సీ కే పెద్ది లెవెన్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో మురళీ లెవెన్ పార్క్ రోడ్, ఎలైట్ లెవెన్స్ వర్సెస్ శివ పార్వతి టీమ్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో శివ పార్వతి జట్టు,టెక్ 7 వర్సెస్ లెవెన్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో లెవెన్స్ జట్టులు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతిని కూటమి నాయకులు అందజేశారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, టల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య శ్రీకారం



చీరాల (చైతన్యరథం): చీరాల మండలం బుర్లవారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం గ్రామంలోని నూతన పంచాయతీ భవనం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు రూ.55 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ పాలన మరింత బలోపేతం చేసే దిశగా రూ.35 లక్షలతో నూతన పంచాయతీ భవనం, అంతర్గత రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.33 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు. మొత్తం రూ.1.23 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని, బుర్లవారిపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం బుర్రవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ల రాంబాబు, ఎంపీడీవో విజయ రామచంద్రుడు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వ్యాపారవేత్త సిద్ధిబుచ్చేశ్వరరావు, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, బుర్ల వెంకటరావు, బొంత గొర్ల రాధా కొమ్మనబోయిన రజిని, భాను వివిధ హోదాలో ఉన్న నాయకులు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు

**● కుప్పంలో 85 మందికి ఉత్తమ కార్యకర్త షీల్డ్‌లు అందజేత**




కుప్పం (చైతన్యరథం): పార్టీలో పనిచేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీకి కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని సరైన సమయంలో సరైన గుర్తింపును ఇచ్చి గౌరవిస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వెల్లడించారు. సోమవారం కుప్పంలో 85 మందికి ఉత్తమ కార్యకర్తలకు షీల్డ్‌లు ప్రధానం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలోని ఇండ్లను అత్యధికంగా యాప్‌లో పూర్తి చేసిన కార్యకర్తల కృషిని గుర్తిస్తూ, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 85 మంది ఉత్తమ కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త షీల్డ్‌లు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ షీల్డ్‌లను కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబంధిత కార్యకర్తలకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజాహిత, సుపరిపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో పార్టీ కార్యకర్తల పాత్ర కీలకమని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు తెలిపారు.

# తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా పనబాక లక్ష్మి బాధ్యతలు స్వీకరణ



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా సోమవారం పనబాక లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... "నన్ను నమ్మి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తనకు లభించిన ఈ అవకాశాన్ని అధ్యక్షురాలుగా పదవి లాగా కాకుండా బాధ్యతగా నిర్వర్తిస్తాను. నాయకులతో సమన్వయం చేసుకుంటూ కార్యకర్తలకు న్యాయం చేస్తూ ముందుకు వెళ్తాను. తెలుగువారి ఆత్మగౌరవం... తెలుగుదేశం సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని పునాదిగా చేసుకుని ఏర్పడిన తెలుగుదేశంపార్టీ దేశ రాజకీయ పార్టీల్లో ఒక పెను ప్రభంజనం సృష్టించింది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు స్థాపించిన ఈ పార్టీకి నేటికీ తిరుగులేదు. ఎన్ని డొక్కు ఫ్యానులు వచ్చినా, ఈ రాష్ట్రాన్ని గాలి బ్యాచ్‌తో సర్వనాశనం చేయాలని చూసినా, మన పార్టీని విధ్వంసం చేయాలని చూసినా మన పార్టీ అర అంగుళం కూడా చెక్కు చెదరలేదు." అని పనబాక లక్ష్మీ తెలిపారు.

# మడకశిర నగర పంచాయతీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**●కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు**



మడకశిర (చైతన్యరథం): మడకశిర పట్టణం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు... గతంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిన అభివృద్ధి పనుల పురోగతి గురించి చర్చించారు. మంజూరైన రూ.2 కోట్లతో మడకశిర పట్టణం వార్డులలో అవసరమున్న చోట రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులు గత వైసీపీ ప్రభుత్వంలో తాజ్ క్లినిక్ రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ఇప్పుడు మంజూరైన నిధులతో తాజ్ క్లినిక్ రోడ్డు, పూలే విగ్రహం బురుజు రోడ్డు, 15వ వార్డు, ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల కూసే బండ, 11వ వార్డు, మారుతీ నగర్ మాళె రొప్పం, యాదవ కాలనీ , టైలర్ కాలనీ, ఇంకా అవసరమున్న వారడులలో రోడ్డు డ్రైనేజ్ పనులకు టెండర్లు పిలువమన్నారు. పాత విద్యుత్ స్తంభాల మార్పు, కొత్త విద్యుత్ స్తంభాల కోసం ప్రతిపాదనలు పంపాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ లో అత్యవసరం ఉన్నచోట నీటి సమస్య విద్యుత్ డ్రైనేజ్ వంటి పనులకు రాజీ పడకుండా కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, ప్రభావతి హనుమంతు, కౌన్సిలర్లు ఉమాశంకర్, బలరాం సావిత్రమ్మ, సుజాతమ్మ మేఘన రమేష్, శ్రీనివాసులు ఓబులమ్మ, సుధాకర్ నాయక్,పార్వతమ్మ దాసప్ప, విక్రమ్ ప్రియాంక,సుభద్ర నాగేంద్ర, పాల్గొన్నారు,

# క్రమశిక్షణ గల పార్టీ టీడీపీ : గొట్టిపాటి లక్ష్మీ

**● దర్శిలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేత**




దర్శి (చైతన్యరథం): టీడీపీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయబట్టే 40 ఏళ్లుగా పార్టీ సుదర్ఘీ రాజకీయాల్లో క్రీయాశీలంగా మారిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. సోమవారం నియోజకవర్గంలోని ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలేనని ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేసి ప్రజల ఆశయాల కనుగుణంగా ప్రజల లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి నడిపించే ఒక మంచి క్రమశిక్షణ గల పార్టీగా మనం రూపుదిద్దుకోగలిగం. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె చేస్తున్న కృషికి ప్రతి గడపకు అందించే బాధ్యత మన కార్యకర్తలు తీసుకోవాలని, అలా ప్రజల పార్టీగా ప్రజల మంచి కోసం, ప్రజల అభివృద్ధి కోసం, మన ప్రాంతా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో మన నియోజకవర్గంలో 60 మంది కార్యకర్తలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఏడాది 300 మంది కార్యకర్తలకు నా చేతులు మీదగా ప్రశంసా పత్రాలు అందించేందుకు ఆ విధమైన కృషి, ఆ విధమైన గుర్తింపు గ్రామ గ్రామాన కార్యకర్తల్లో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# ప్రజల వద్దకు 25వ రోజు ఎమ్మెల్యే ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): 100 రోజులు... 100 గ్రామాలు కార్యక్రమాన్ని 25వ రోజు అమరావతి మండలం మల్లాది గ్రామంలో నిర్వహించారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన... సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు.

# సత్యసాయి జిల్లా టీడీపీకి కంచుకోట చేయడమే లక్ష్యం



పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లాను తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా చేయడమే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని హిందూపురం పార్లమెంటు కమిటీ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు, సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. పుట్టపర్తి, కమ్మవారిపల్లి రోడ్డు, వేణుగోపాలస్వామి ఆలయ సమీపంలోని సదన్ మేడ గెస్ట్ హౌస్ లో హిందూపురం పార్లమెంటు కమిటీ సభ్యులతో ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని ఎం.ఎస్.రాజు గారు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..... శ్రీ సత్యసాయి జిల్లాలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులంతా తమవంతు సహాయ సహకారాలు అందించాలి. పార్టీ అధిష్టానం మనమీద పెట్టుకున్న నమ్మకాన్ని నూటికి నూరుశాతం నిలబెట్టుకోవాల్సిన అవసరం చాలా ఉంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నో కష్టాలు, నిందలు, అవమానాలు ఎదుర్కొన్నటువంటి టీడీపీ కార్యకర్తలకు అందరం అండగా నిలవాలి. వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తూ, పార్టీలో ముందుకు నడిపించాలి. తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అధినేతలు అనే విషయాన్ని ఆచరణాత్మకంగా శ్రీ సత్యసాయిజిల్లాలో చేసి చూపించాలి. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా నిలబడుతుందనే నమ్మకాన్ని కలిగించాలి. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశంపార్టీ నాయకులకే చెప్పుకునేలా ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించాలి. అధికారులు, ప్రజలకు మధ్య నాయకులు సమన్వయకర్తలుగా ఉండాలి. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జోడెద్దుల బండిలా వేగంగా ముందుకు నడిపించేందుకు కష్టపడాలి" అని ఎం.ఎస్ రాజు సూచించారు.

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే మా లక్ష్యం

**● మార్కాపురంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



మార్కాపురం (చైతన్యరథం): రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం తర్లపాడు మండలంలోని గానుగపెంట, పోతలపాడు గ్రామలలో రైతన్న మీకోసం కార్యక్రమలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతలపాడు గ్రామంలో మొదటగా 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం పోతలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్నివిధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గతప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్నివిధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో మేము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లాసాధన కోసం సుమారు63రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆసమయాలలో పోలీసులతో దీక్షలు చేయకుండా మాపై అక్రమ కేసులు బనాయించారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాల విధానాన్ని చూసి వైసీపీ వాళ్లు జీర్ణించుకోలేక కోటిసంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై మీఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మనఆరోగ్యాలు కాపాడుకోవాలి అన్నారు. సీజనల్గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలుకలిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటలపై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్నివిధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని, ప్రతిరైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేయలన్నారు.

# యోగ అద్భుతం... అజరామరం : ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల (చైతన్యరథం): యోగ విద్య ఒక అద్భుతమని, తరతరాలపాటు అజరామ రంగ నిలిచి ఉంటుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. గత మూడు రోజులుగా బాపట్ల జిల్లా జిల్లెల్లముడిలో జరుగుతున్న జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్షిప్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... శరీరాన్ని వివిధ యోగా ఆసనాల భంగిమలకు తగినట్లుగా ధనుస్సు వలె అత్యంత సులువుగా వంచుతూ యోగ అభ్యాసకులు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు. భారతీయతలో యోగా కూడా అంతర్భాగమని, దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ అలవాట్లు వివిధ జీవన శైలి, భిన్న సంస్కృతులు ఉన్న ప్రజలను ఒక వేదిక మీదకు తీసుకువచ్చిన మహత్తరశక్తి యోగ అని వ్యాఖ్యానించారు. జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. అబ్బురపరిచే రీతిలో, ఔరా అనిపించే స్థాయిలో వివిధ రాష్ట్రాలలోని విజేతలైన యోగ అభ్యాసకుల శాక్ష్మయ ఆసనాలను ప్రత్యేకించి కొనియాడారు.యోగాసనాల పట్ల ఆసక్తిని అనురక్తిని సమాజంలో పెంపొందించేందుకు యోగాసన ఛాంపియన్షిప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల అపోహలను, అనుమానాలను తొలగించుకొని మంచి గురువు వద్ద శిక్షణ పొంది నిత్యం యోగ అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన యువతి అనీషా భౌమిక్ కు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా అందజేశారు. మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో యోగా ఛాంపియన్షిప్ 2025కు పోటీలకు ఆతిథ్యం ఇచ్చి ఆదరించిన జిల్లెల్లమూడి శ్రీ విశ్వజనని పరిషత్ యాజమాన్యాన్ని అభినందించారు. పరిషత్తు అందించిన సేవలు, సహాయ సహకారాలు ఎంతో ప్రశంసనీయమని దీనికి కారకు లైన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించారు.

## న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్...

# బుమ్రా, హార్దిక్‌కు విశ్రాంతి?




జనవరి 11 నుంచి భారత్‌లో జరిగే న్యూజిలాండ్ వన్డే సిరీస్ నుంచి పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు విశ్రాంతి ఇవ్వనున్నట్లు సమాచారం. భారత్ పర్యటనలో భాగంగా న్యూజిలాండ్ మూడు వన్డేలు, ఐదు టీ 20లు ఆడనుంది. ఆ తరువాత ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొనే భారత జట్టును ఇటీవలే బీసీసీఐ ప్రకటించింది. న్యూజిలాండ్ జరగనున్న టీ20 సిరీస్‌లోనూ అదే జట్టు పాల్గొననుంది. అయితే న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కు సంబంధించి ఇంకా భారత జట్టును ప్రకటించాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ క్రికెటర్లు జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యకు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్లో భాగంగా, టీ 20 వరల్డ్ కప్ 2026ను కూడా దృష్టిలో పెట్టుకొని, ఆ సమయానికి వారిద్దరూ ఫిట్‌గా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**పంత్ స్థానంలో ఇషాన్!**

అలాగే రిషబ్ పంత్ స్థానంలో ఇటీవల కాలంలో అద్భుతమైన ఫామ్లో ఉన్న ఇషాన్ కిషన్ లేదా జితేశ్ శర్మను జట్టులోకి ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే ఇషాన్ కిషన్‌కే ఎక్కువ అవకాశాలున్నాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ ఈ విషయమై బీసీసీఐ నుంచి ఇప్పటి వరకైతే ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. హార్దిక్ పాండ్య.. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ తర్వాత, మళ్లీ వన్డే జట్టులోకి రాలేదు. అలాగే బుమ్రా సైతం 2023 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత నుంచి వన్డే మ్యాచ్ ఆడలేదు.

టీమ్ ఇండియా ఆటగాళ్లు దేశవాళీల్లో తప్పనిసరిగా ఆడాలని బీసీసీఐ నిబంధన విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. పాండ్య, విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బరోడా తరపున ఆడనున్నాడు. జనవరి 3, 6, 8 తేదీల్లో రాజ్‌కోట్ వేదికగా బరోడా చివరి మూడు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటిలో అతడు రెండింట్లో పాల్గొనే అవకాశం ఉంది.

### విజయ్ హజారే ట్రోఫీ..

# మరో మ్యాచ్‌లో విరాట్?



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి..విజయ్ హజారే ట్రోఫీలో మరో మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. విజయ్ హజారే ట్రోఫీ మూడో రౌండ్ మ్యాచ్‌లు సోమవారం ప్రారంభమయ్యాయి. అయితే ఢిల్లీ తరపున విరాట్ కోహ్లి, ముంబయి తరపున రోహిత్ శర్మ బరిలోకి దిగలేదు. ఢిల్లీ, సౌరాష్ట్ర.. ముంబయి, ఛత్తీస్ గఢ్ జట్లు తలపడగా వారిద్దరూ ఆడలేదు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఈ ట్రోఫీలో ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రెండు మ్యాచ్‌లు ఆడేశారు. వీరిద్దరూ జనవరి 11 నుంచి న్యూజిలాండ్ జరగనున్న వన్డే సిరీస్ లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో వారు జాతీయజట్టుతో త్వరలో కలవాల్సి ఉంది. అయితే విరాట్ కోహ్లి.. విజయ్ హజారే ట్రోఫీలో మరో మ్యాచ్ ఆడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జనవరి 6న ఢిల్లీ, రైల్వేస్‌కు మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మాచ్‌లో కోహ్లి బరిలోకి దిగనున్నాడని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. రోహిత్ శర్మ మాత్రం ఈ ట్రోఫీలో మరో మ్యాచ్ ఆడే ఛాన్స్ లేదు. విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లి మొదటి మ్యాచ్‌లో సెంచరీ, రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. రోహిత్ శర్మ తొలి మ్యాచ్లో సెంచరీ చేసి, రెండో మ్యాచ్‌లో డకౌట్ అయిన విషయం తెలిసిందే.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి.. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత అక్టోబర్ 19న వన్డేల్లో పునరాగమనం చేశారు. ఆస్ట్రేలియాతో వారి గడ్డ మీద జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో తిరిగి బరిలోకి దిగారు. మొదటి వన్డేలో రోహిత్ 8 పరుగులు చేస్తే, విరాట్ డకౌట్ అయ్యాడు. ఇక రెండో మ్యాచ్‌లో రోహిత్ శర్మ తన ఫామ్ అందుకొని, అర్ధ సెంచరీ చేశాడు. కోహ్లి మాత్రం ఈ మ్యాచ్ లోనూ డకౌట్ అయ్యాడు. కానీ మూడో మ్యాచ్‌లో అతడు కూడా అర్ధశతకంతో ఫామ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అజేయ సెంచరీతో (121) సత్తా చాటాడు.

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్లోనూ ఈ జోడీ అద్భుతంగా రాణించింది. రాంచీ వేదికగా జరిగిన మొదటి వన్డేలో విరాట్ సెంచరీ(135), రోహిత్ హాఫ్ సెంచరీ (57) సాధించారు. రాయపూర్‌లో జరిగిన రెండో వన్డేలోనూ కోహ్లి శతకం (102) బాదాడు. విశాఖపట్నంలో జరిగిన మూడో వన్డేలో అజేయ హాఫ్ సెంచరీ (65) చేశాడు. రెండో వన్డేలో రోహిత్ విఫలమైనప్పటికీ, మూడో వన్డేలో అర్ధశతకంతో (75)తో తిరిగి లయ దొరకబుచ్చుకున్నాడు. టీ20లు, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన వీరిద్దరూ కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. వన్డే వరల్డ్ కప్ 2027లో పాల్గొనడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు.

# మెస్సీని దాటేసి.. రొనాల్డో అరుదైన ఘనత




ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన రికార్డు నెలకొల్పాడు. సౌదీ ప్రో లీగ్‌లో అల్ నస్ర్ తరఫున అల్ అఖ్‌దౌద్‌తో జరిగిన మ్యాచ్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించిన రొనాల్డో.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో 40 గోల్స్ పూర్తి చేశాడు. ఈ క్రమంలో లియోనెల్ మెస్సీని వెనక్కి నెట్టి, ప్రపంచంలోనే 14 సార్లు ఏడాదిలో 40కిపైగా గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

ఈ లీగ్‌లో అల్ నస్ర్ 3-0తో విజయం సాధించింది. సౌదీ ప్రో లీగ్ చరిత్రలోనే వరుసగా పది మ్యాచులు గెలిచిన మొదటి క్లబ్‌గా అల్ నస్ర్ రికార్డు సృష్టించింది. రొనాల్డో 31వ నిమిషంలో ఓ గోల్ చేయగా.. ఫస్ట్ హాఫ్ ఆఖరిలో మరో అద్భుతమైన గోల్ వేశాడు. చివరి నిమిషాల్లో జోవో ఫెలిక్స్ మరో గోల్ జోడించాడు.

**మెస్సీని వెనక్కి నెట్టి..**

ఈ ఏడాది రొనాల్డో క్లబ్ స్థాయిలో 32 గోల్స్, పోర్చుగల్ జాతీయ జట్టుకు 8 గోల్స్ చేశాడు. మొత్తంగా అతని కెరీర్‌లో 14 సార్లు ఒకే ఏడాదిలో 40కిపైగా గోల్స్ వేశాడు. దీంతో అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని అధిగమించాడు. మెస్సీ 13 సార్లు మాత్రమే ఒకే సంవత్సరంలో 40 సార్లు గోల్స్ సాధించగలిగాడు. రొనాల్డో, మెస్సీల తర్వాత రాబర్ట్ లెవాండోవ్‌స్కీ (9 సార్లు), ఎంబాపే, హ్యారీ కేన్, హాలాండ్ (తలో 5 సార్లు) మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. నాలుగు సార్లు (2011-14) ఏడాదిలో 60కిపైగా గోల్స్ చేసిన ఘనత కూడా రొనాల్డోదే.




# ఒకే మ్యాచ్‌లో 8 వికెట్లు

### టీ 20ల్లో ప్రపంచ రికార్డ్

భూటాన్ యువ స్పిన్నర్ సోనమ్ యేషే క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. టీ20 చరిత్రలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అతడు అందుకున్నాడు. మయన్మార్‌తో జరిగిన మూడో అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 8 వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. 22 ఏళ్ల యేషే కేవలం 7 పరుగులే ఇచ్చి ఏకంగా 8 వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టును కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేశాడు.

127 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మయన్మార్ బ్యాటర్లు యేషే స్పిన్ ముందు పూర్తిగా చేతులెత్తేశారు. ఈ ప్రదర్శనతో టీ20 ఫార్మాట్‌లో.. ఒకే మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా యేషే రికార్డు నెలకొల్పాడు. అంతకు ముందు పురుషుల టీ20 అంతర్జాతీయాల్లో గరిష్ఠంగా 7 వికెట్లు మాత్రమే నమోదయ్యాయి. ఈ సిరీస్ మొత్తంలోనూ యేషే ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు తీసి భూటాన్ విజయాలకు కీలకంగా నిలిచాడు.

# మెల్‌బోర్న్ పిచ్‌పై ఐసీసీ 'అసంతృప్తి'

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ పిచ్‌పై ఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. యాషెస్ సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో బౌలర్ల హవా కొనసాగిన విషయం తెలిసిందే. రెండ్రోజుల్లోనే ఇరుజట్ల బౌలర్లు 36 వికెట్లు పడగొట్టారు. రెండ్రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. పిచ్ బౌలర్లకు ఎక్కువగా అనుకూలించడంపై అనేక విమర్శలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో మైదానానికి ఒక్క డీమెరిట్ పాయింట్ కేటాయించి పిచ్‌కు 'అసంతృప్తికరం' అని ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. ఎంసీజీ పిచ్ బౌలర్లకు చాలా అనుకూలంగా ఉంది. మొదటి రోజు 20 వికెట్లు, రెండవ రోజు 16 వికెట్లు పడ్డాయి. ఒక్క బ్యాటర్ కూడా కనీసం అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. ఈ పిచ్‌కు 'అసంతృప్తికరం' అని రేటింగ్ ఇస్తున్నాం. మెల్బోర్న్ క్రికెట్ స్టేడియానికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించామని మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రోవ్ తెలిపారు. ఐసీసీ పిచ్ రేటింగ్ వ్యవస్థలో 'వెరీ గుడ్, 'సంతృప్తికరం', 'అసంతృప్తికరం', 'అన్‌ఫిట్' అనే నాలుగు కేటగిరీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. గత ముడు బాక్సింగ్ డే టెస్టులకు ఎంసీజీ 'వెరీ గుడ్' రేటింగ్ పొందడం గమనార్హం.






# బడ్జెట్ బట్టే టికెట్ ధరలు పెంపు: నాగవంశీ



సినిమాబడ్జెట్ ఆధారంగానే టికెట్ ధరలు పెంచుతున్నామని ఎవరినీ దోచేయడానికి కాదని నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెప్పారు. తాము బతి కేదే ఇండస్ట్రీ మీద అని, అలాంటప్పుడు టికెట్ ధరలు పెంచి ప్రేక్షకులు థియే టర్లకు రాకుండా ఎందుకు చేస్తామని ప్రశ్నించారు.ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన టికెట్‌ధరల గురించి ఆయన ఒకఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కొన్ని సినిమాలకు టికెట్ ధర రూ.99గా నిర్ణయించారు. ఆ చిత్రాలు చిన్నవి కాబట్టి వాటికి ఆ ధర పెట్టినా కూడా బడ్జెట్‌కు సరిపడా ఓపెనింగ్స్ వచ్చేస్తాయి. అలాగే రూ.100 కోట్లు. రూ.500కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్నప్పుడు దాని ప్రకారం టికెట్ రేట్లు పెంచు తాం. అంత భారీ చిత్రాలకు కూడా టిక్కెట్ రేట్ రూ.99 ఉంటే సంవత్సరం ఆడితేగానీ రికవరీ అవ్వదు. ఇది సింపుల్ టాపిక్. దాన్ని చాలా పెద్దది చేసి మాట్లాడుతున్నారు. జనాలను దోచేయాలని నిర్మాతలెవరూ అనుకోరు. బడ్జెట్ ఎక్కువ ఉన్నవాటికి మాత్రమే ధరలు పెంచుతున్నామని అందరూ అర్థం చేసుకోవాలన్నారు.

సినిమా ప్రచారాల గురించి నాగవంశీ మాట్లాడుతూ.. సానుభూతి చూపిస్తే హిట్ అవుతుందనేది నిజం కాదు. అలాంటి జిమిక్కుల వల్ల ఒకటి, రెండు సినిమాలు హిట్ అవుతాయేమో కానీ ప్రతి దానికి అవి పనిచేయవు. ప్రచారంలో మాట్లాడిన మాటలు చూసి వచ్చేలా జనాలు లేరు. కథ బాగుంటే ప్రేక్షకులు ఎలాగైనా చూస్తారు. 'లిటిల్ హార్ట్స్' చిన్న చిత్రమే అయినా పెద్ద విజయం సాధించింది కదా.. ఒక మూవీని తొక్కేస్తున్నారు అనేది కూడా వాస్తవం కాదు. హిట్ చేయాలా లేదా అనేది పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుందని నాగవంశీ అన్నారు.

# 8 నుంచి 'కానిస్టేబుల్ కనకం' సీజన్-2



'ఈటీవీ విన్' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'కానిస్టేబుల్ కనకం' ఆగస్టులో విడుదలై, ప్రేక్షకులను విశేషంగా అలరించింది. దీంతో, ఈ సిరీస్ సీజన్ 2 పై ఆసక్తి నెలకొంది. 'కానిస్టేబుల్ కనకం 2' ఎప్పుడొస్తుందా.. అని ఎదురుచూసిన వారికి ఓటీటీ సంస్థ శుభవార్త చెప్పింది. స్ట్రీమింగ్ డేట్‌ను ఖరారు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపింది. 2026 జనవరి 8 నుంచి ఈ సిరీస్ సీజన్ 2 స్ట్రీమింగ్ అవుతుందని ప్రకటించింది.

వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో ప్రశాంత్ కుమార్ దిమ్మల తెరకెక్కించిన సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. కనక మహాలక్ష్మీ అలియాస్ కనకం పాత్రలో వర్ష ఆకట్టుకున్నారు.

కానిస్టేబుల్‌గా పని చేసేందుకు కనకం ఓ ఊరికి వెళుతున్న సమయంలో ఆమెకు చంద్రిక (మేఘ లేఖ) పరిచయం అవుతుంది. ఇద్దరూ స్నేహితులవుతారు. ఒక రోజు కనకం, చంద్రిక కలిసి బండిపై వెళుతుండగా ప్రమాదం జరుగుతుంది. ఆ క్షణం నుంచి చంద్రిక కన్పించకుండా పోతుంది. ఇంతకీ చంద్రిక ఏమైంది? అడవిగుట్టలో దాగిన మర్మం ఏంటి? అక్కడకు వెళ్లిన మహిళలు ఏమవుతున్నారు? కానిస్టేబుల్ కనకం ఈ మిస్టరీని ఎలా ఛేదించింది? అన్నది సిరీస్ కథాంశం. చంద్రిక ఎక్కడుంది అన్నది సీజన్ 2లో కీలకం.

# మార్చి 6న అల్లు శిరీష్ పెళ్లి

నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో శిరీష్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టా లో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా ఈ విషయం చెప్పారు. బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది.. అని వాళ్లు అడగ్గా.. మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక శిరీష్ సోదరుడు అల్లు అర్జున్-స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం. శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్-లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్ అని చెప్పారు.

# తాత-మనవడి మధ్య యుద్ధం.. ది రాజా సాబ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రభాస్ 'ది రాజాసాబ్' విడుదలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో చిత్ర బృందం ప్రచారాన్ని వేగవంతం చేస్తోంది. హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా ది రాజాసాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ నటిస్తుండగా.. సంజయ్ దత్, బొమన్ ఇరానీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచిరిలీజైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి కానుకగా ది రాజాసాబ్ జనవరి 9న రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడు తుండటంతో ప్రమోషన్స్‌లే వేగం పెంచిన మేకర్స్ తాజాగా ఈ సినిమా రిలీజ్ ట్రైలర్‌ని సోమవారం విడుదల చేశారు.

మొదటి ట్రైలర్ లో ప్రభాస్ కామెడీని చూపించిన మారుతి ఈ ట్రైలర్‌లో అసలు సిసలైన కథను చూపించాడు. డార్లింగ్ నవ్వించడమే కాదు.. భయపెట్టగలడు అని కూడా ఈ ట్రైలర్‌లో చూపించారు. మొదటి నుంచి చెప్పినట్లే..తాత- మన వడిల మధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా. తాను సంపాదించిన ఆస్తి ఎవరికి దక్క కూడదు అని చనిపోయాక కూడా ఆత్మగా తిరుగుతూ.. బంగ్లాలోకి ఎవరైనా వస్తే చంపేసే తాత. ఇక బామ్మ దగ్గర రాజా సాబ్‌లా పెరిగిన మనవడు. బామ్మ ఆరో గ్యం క్షీణించడంతో.. ఆమెను కాపాడు కోవడానికి ఎంతకైనాతెగించే రాజాసాబ్.. చివరకు తాతను ఎదిరించి అయినా ఆ బంగ్లాను సొంతం చేసుకొని.. ఆమెను కాపాడాలనుకుంటాడు. ఇక సొంత మనవడు అయినప్పటికీ ఆత్మగా ఉన్న తాత.. అతడిని కూడా చంపాలని ప్రయత్నిస్తాడు. చివరకు వీరిద్దరిలో ఎవరు గెలిచారు.. బామ్మను రాజాసాబ్ కాపాడు కున్నాడా.. తాత ఇన్నేళ్ళైనా ఆత్మగా ఎలా ఉండగలిగాడు.. చివరకు ఆత్మను రాజాసాబ్ ఏం చేశాడు.. అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

ఇప్పటివరకు హర్రర్ జానర్‌ను ప్రభాస్ ట్రై చేయలేదు. మొదటిసారి రాజాసాబ్‌లో దెయ్యాలతో యుద్దానికి దిగాడు. ట్రైలర్ మొత్తాన్ని యాక్షన్‌తో నింపేశారు. ప్రభాస్ బంగ్లాలోకి అడుగుపెట్టిన దగ్గరనుంచి తాత మాట్లాడడం, డార్లింగ్ ని భయపెట్టాలని చూడడం, మొసలితో ఫైట్ ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రతిసారి ప్రభాస్.. తాతతో సవాలు విసరడం.. ఆస్తి మొత్తం తన బామ్మదే అని చెప్పడం.. తాత రాక్షసత్వానికి ఎలాగైనా ముగింపు పలకాలని ప్రభాస్ చేసే ప్రతి ప్రయత్నం ట్రైలర్‌లో కనిపిస్తుంది. ఇక చివర్లో అసలు సిసలైన గెటప్.. జోకర్ లుక్ లో డార్లింగ్ అదిరిపోయాడు. తాత లుక్ నుంచి జోకర్ లుక్ వరకు కూడా డార్లింగ్ అదరగొట్టేశాడు. ఇక థమన్ మ్యూజిక్‌తో రఫ్ఫాడించేశాడు. విజువల్స్ అయితే నెక్స్‌ట్ లెవెల్ అని చెప్పొచ్చు. హర్రర్ సినిమాలకు వీఎఫ్ఎక్స్ చాలా ప్రధానం. ట్రైలర్ లో చూపించినదాన్ని బట్టి.. కొద్దిగా లేట్ అయినా కూడా మంచి అవుట్ పుట్‌ని రాబట్టినట్లు తెలుస్తోంది. మొత్తానికి ఇది కదా అసలు సిసలైన ట్రైలర్ అని అనిపించాడు మారుతి.

# కొత్త ఏడాదిలో ముందుగా వచ్చే సినిమాలు ఇవే..

కొత్త సంవత్సరంలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు పలు సినిమాలు సిద్ధమవుతున్నాయి. అవేమిటో ఓ లుక్కేద్దాం.

శ్రీనందు హీరోగా నటిస్తూ..స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకుడు. యామిని భాస్కర్ కథానాయిక. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం డిసెంబరు 12న రావాల్సి ఉంది. అయితే, 'అఖండ2' కారణంగా వాయిదా పడి, కొత్త ఏడాదిలో ప్రేక్షకుల పలకరించడానికి వస్తోంది. జనవరి 1న ఈ చిత్రం విడుదల కానుంది. సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథాంశంతో సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

***సఃకుటుంబానాం:*** రామ్ కిరణ్, మేఘ ఆకాశ్ జంటగా ఉదయ్ శర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సఃకుటుంబానాం'. హెచ్. మహదేవ గౌడ్ నిర్మాత. రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, సత్య, తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ కూడా తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం డిసెంబరు 19న రావాల్సి ఉంది. ఇప్పుడు కొత్త ఏడాదిలో జనవరి 1న థియేటర్లలో విడుదల కానుంది. అందరూ మెచ్చే మంచి కుటుంబ కథాంశంతో రూపొందుతున్న చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

***వనవీర:*** అవినాశ్ తిరువీధుల హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన చిత్రం 'వనవీర'. పురాణాల టచ్‌తో సాగే గ్రామీణ నేపథ్య చిత్రంగా 'వానర' పేరుతో దీనిని విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే, సెన్సార్ బోర్డు అభ్యంతరాల మేరకు దాన్ని 'వనవీర'గా మార్చారు. అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి అంకిత్ రెడ్డి నిర్మించారు. సిమ్రాన్ చౌదరి కథానాయిక. జనవరి 1న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది.

***'45':*** బతికినన్ని రోజులు సంతోషంగా బతకాలని చెప్పే చిత్రం '45' అన్నారు కథానాయకుడు శివ రాజ్ కుమార్. ఆయన.. ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రధారులుగా అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రమిది. సూరజ్ ప్రొడక్షన్ సంస్థ నిర్మించింది. జనవరి 1న తెలుగులో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయి.

***ఘంటసాల ది గ్రేట్:*** మహాగాయకుడు ఘంటసాల గురించి ఈతరానికి తెలియాలనే తపనతో ఎంతో కష్టపడి తీసిన సినిమా 'ఘంటసాల ది గ్రేట్'' అంటున్నారు దర్శకుడు సి. హెచ్.రామారావు. ఆయన దర్శకత్వంలో కృష్ణచైతన్య టైటిల్ పాత్ర పోషించిన చిత్రమిది. మృదుల, సుమన్, సాయికిరణ్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. జనవరి 2న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.



***నీలకంఠ:*** బాలనటుడిగా పలు తెలుగు, తమిళ సినిమాలతో మెరిసిన మాస్టర్ మహేంద్రన్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం నీలకంఠ. నేహా పఠాన్, యష్ణ ముతులూరి, స్నేహా ఉల్లాల్ కథానాయికలు. రాకేశ్ మాధవన్ దర్శకుడు. మర్లపల్లి శ్రీనివాసులు, వేణుగోపాల్ దీవి నిర్మాతలు. తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో జనవరి 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. చేయని తప్పునకు ఊరంతా నింద మోపినప్పుడు కథానాయకుడు ఆ పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నాడనే కథతో రూపొందిన సినిమానే ఇది.. అని చిత్ర బృందం చెబుతోంది.

***మరోసారి 'నువ్వు నాకు నచ్చావ్'***

వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నువ్వు నాకు నచ్చావ్'. కె. విజయభాస్కర్ దర్శకుడు. త్రివిక్రమ్ కథ, మాటలు అందించారు. 2001 సెప్టెంబర్లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సరికొత్త హంగులతో థియేటర్లలో రానుంది. జనవరి 1న 4కెలో సందడి చేయబోతోంది. ప్రకాశ్ రాజ్, సుహాసిని, చంద్రమోహన్, సునీల్, ఆశా సైనీ, బ్రహ్మానందం, ఎమ్మెస్ నారాయణ, సుధ, హేమ, తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. కోటి అందించిన సంగీతం సినిమాను మ్యూజికల్ హిట్‌గా నిలిపింది.